# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు




తెలంగాణలో హరిత విప్లవం దిశగా కీలక అడుగులు..


CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 17 డిసెంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 320/ పేజీలు : 8 / వెల : రూ.5/-




## భూమి లేని నిరుపేద కుటుంబాలకు

# రూ.12 వేలు

- ఏడాదిలో రెండు విడతలుగా చెల్లింపు
- తొలి దఫా సొమ్ము ఈ నెల 28న జమ
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి
- ఆర్థికస్థితిపై భారాస తప్పుదోవ పట్టిస్తోందని విమర్శ


2 లో

రైతు భరోసా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారు. సంక్రాంతి నాటికి అమలు చేస్తాం. ఈ ఏడాది రూ.22,500 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించబోతున్నాం.

రైతు భరోసా అమలుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కట్టుబడి ఉన్నారు. సంక్రాంతి నాటికి అమలు చేస్తాం. ఈ ఏడాది రూ.22,500 కోట్లతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించబోతున్నాం. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతిగృహాల్లో డైట్, కాస్మెటిక్స్ ఛార్జీలను పెంచాం. రాష్ట్రంలో భూమి లేని నిరుపేద కుటుంబాలన్నిటికీ ఏడాదికి రూ.12 వేల చొప్పున చెల్లించే కార్యక్రమాన్ని ఈ నెల నుంచే అమలు చేస్తామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవమైన డిసెంబరు 28న దీన్ని ప్రారంభిస్తామన్నారు. సంవత్సరంలో రెండు విడతలుగా అందించే ఈ నగదులో తొలి విడతగా రూ.6 వేల మొత్తాన్ని ఆ రోజే లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తామని ప్రకటించారు. ఖమ్మం డీసీసీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థికస్థితిపై భారాస నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, దీనిపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా? అని సవాల్ చేశారు. తెలంగాణలో 2014 నాటికి ఎఫ్ఆర్‌బీఎం రుణాలు రూ.72,658 కోట్లుండగా.. గత ప్రభుత్వం నేరుగా వాణిజ్య బ్యాంకుల నుంచి రూ.3,89,673 కోట్ల రుణాలు తెచ్చిందని భట్టి వెల్లడించారు. రాష్ట్ర విభజన నాటికి ఎస్‌పీవీ

# సీఎం చంద్రబాబుతో...

# పవన్ కల్యాణ్ భేటీ!



### తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించారు

- పవన్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలి
- ఈ నేపథ్యంలో.. ఏ శాఖను కేటాయించాలన్న దానిపై చర్చ
- నాగబాబు ప్రమాణస్వీకార తేదీపైనా నిర్ణయం తీసుకునే అవకాశముంది
- నామినేటెడ్ పదవుల తుదిజాబితా, ఇతర అంశాలపైనా చర్చలు
- ప్రమాణస్వీకారం తర్వాత నాగబాబును ఎమ్మెల్సీగా ఎన్నుకొనే అవకాశముంది
- రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలి

**సచివాలయం:** ఏపీ సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై ఇద్దరు నేతలు చర్చించారు. పవన్ సోదరుడు నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోవాలని ఇప్పటికే నిర్ణయించిన నేపథ్యంలో.. ఏ శాఖను కేటాయించాలన్న దానిపై చర్చించినట్లు తెలుస్తోంది. నాగబాబు ప్రమాణస్వీకార తేదీపైనా నిర్ణయం తీసుకునే అవకాశముంది. నామినేటెడ్ పదవుల తుదిజాబితా, ఇతర అంశాలపైనా చర్చించినట్లు సమాచారం. ప్రమాణస్వీకారం తర్వాత నాగబాబును ఎమ్మెల్సీగా ఎన్నుకొనే అవకాశముంది. ఇటీవల జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించిన నేపథ్యంలో రాబోయే సహకార ఎన్నికల్లోనూ ఇదే తరహా సమన్వయం కొనసాగించాలని ఇరువురు నేతలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

## రాజధాని రైతుల సమస్యలకు

# త్వరలోనే పరిష్కారం

గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని ఆర్-5 జోన్ తీసుకొచ్చింది

ఆర్-5 జోన్‌లో పట్టాలిచ్చిన పేదలకు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలిస్తాం

సుప్రీంకోర్టులో రాజధానిపై ఉన్న కేసులు పరిష్కరించేలా ముందుకెళ్తున్నాం

గతంలో చెప్పిన విధంగానే రాజధానిని తప్పకుండా పూర్తిచేస్తాం

మూడేళ్లలో ఇది సాధ్యం కానుంది

ఇప్పటికే రూ.20 వేల కోట్ల పనులకు సంబంధించిన టెండర్లకు సీఆర్‌డీఏ ఆమోదం

నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది : మంత్రి నారాయణ



**మంగళగిరి :** రాజధాని రైతుల సమస్యలకు త్వరలోనే పరిష్కారం చూపిస్తామని మంత్రి నారాయణ తెలిపారు. నీరుకొండలో ఎంజీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి

2 లో

# బంగ్లాదేశ్‌లో దాడులపై భారత్ గళం విప్పాలి

ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలి

విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్.. ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది

ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది : కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ

..2వ పేజీలో



**ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో మైనారిటీలు, హిందువులపై దాడులు జరుగుతున్న సంగతి తెలిసిందే. దీనిపై లోక్‌సభలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకాగాంధీ మాట్లాడారు. ఆ దాడులపై భారత్ గళం విప్పాలని కోరారు."బంగ్లాదేశ్‌లో మైనారిటీలైన



## పోలవరం ప్రాజెక్టును సందర్శించిన చంద్రబాబు

ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. వ్యూ పాయింట్ నుంచి ప్రాజెక్టు పనులను సీఎం పరిశీ లించారు. అధికారులు ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శ నను తిలకించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. దయా ఫ్రం వాల్, గైడ్ బండ్ నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందని ప్రశ్నించగా.. రూ.1200 కోట్లకు పైగా అవుతుందని అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పురోగతిపై అధికారులు, ఇంజినీర్లతో చంద్రబాబు సమీక్షించనున్నారు. సీఎం పర్యటనతో పోలవరం నిర్మాణం, పునరావాసం, పరిహారంపై స్పష్టత వస్తుందని రైతులు, నిర్వాసితులు ఆశలు పెట్టుకు న్నారు. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు కూటమి సర్కారు వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ దిశగా చేపట్టే పనుల షెడ్యూల్‌ను సీఎం వెల్లడించనున్నారు.

**రాష్ట్ర మంతటికీ ఉపయోగం..** నేరుగా నీటిని విశాఖకు కూడా తరలించి, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, అక్కడి నుంచి వంశధారకు వెళ్తుంది. ఈ పనులన్నీ పూర్తి చేయగలిగితే రాష్ట్రంలో అన్ని జిల్లాలకు ఉపయోగం ఉంటుంది. శ్రీకాకుళం నుంచి కర్నూలు, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి వరకు నీటి సమస్య ఉండదు. ప్రాజెక్టు ప్రాముఖ్యత చూస్తే 50 లక్షల క్యూసెక్కులు డిశ్చార్జ్ చేసే సామర్థ్యం ఉంది. 93 మీటర్లు దయా ఫ్రం వాల్.. అత్యంత ఎత్తైన స్పిల్ వే గేట్లు ఏర్పాటు చేస్తున్నాం. బహుళ ప్రయోజనాల కోసం వినియోగించే ప్రాజెక్టు పోలవరం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

# పోలవరం ఏపీకి...

# జీవనాడి..!!

### 2026 అక్టోబరు నాటికి పోలవరం పూర్తి చేయడమే లక్ష్యం

### 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి కావాలి

### పోలవరం ప్రాజెక్టు వద్ద సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన

- హెలికాప్టర్‌లో పోలవరం చేరుకున్న సీఎం.. వస్తూనే విహంగ వీక్షణం
- పోలవరం గ్యాప్1 పనులను పరిశీలించి.. ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు
- డయాఫ్రం వాల్ నిర్మాణ పనులపై ఆరా తీశారు
- ఈ ప్రాజెక్టు వల్ల 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుంది
- 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి సాధ్యపడుతుంది
- విశాఖ పారిశ్రామిక అవసరాలు, తాగునీటికి 23 టీఎంసీలు అందుబాటులోకి వస్తాయి
- పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు...
- పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుంది
- పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశాం
- రాబోయే రోజుల్లో కృష్ణా నుంచి నాగార్జున సాగర్ కెనాల్‌కు అనుసంధానం చేయాలి
- వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుంది..
- 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పని చేశాం..: ఏపీ సీఎం చంద్రబాబు



**పోలవరం:** పోలవరం ప్రాజెక్టును 2026 అక్టోబరు నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి డయాఫ్రం వాల్ పూర్తి కావాలని అధికారులకు చెప్పానని తెలిపారు. పోలవరం ప్రాజెక్టు వద్ద సీఎం చంద్రబాబు సుడిగాలి పర్యటన చేశారు. హెలికాప్టర్‌లో పోలవరం చేరుకున్న సీఎం.. వస్తూనే విహంగ వీక్షణం చేశారు. ఆ తర్వాత మంత్రి నిమ్మల రామానాయుడు, ఇతర అధికారులతో కలిసి వ్యూపాయింట్‌కు వెళ్లారు. పోలవరం గ్యాప్1 పనులను పరిశీలించి.. ఛాయాచిత్ర ప్రదర్శనను తిలకించారు. ప్రాజెక్టు రోడ్డు మార్గం ద్వారా నిర్మాణ ప్రాంతానికి వెళ్లి.. అక్కడి పనులు పరిశీలించారు. డయాఫ్రం వాల్ నిర్మాణ పనులపై ఆరా తీశారు. అనంతరం అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించి, పోలవరం ప్రాజెక్టు పనుల షెడ్యూల్‌ను ప్రకటించారు.

**పోలవరం ఏపీకి జీవనాడి..** పోలవరం ప్రాజెక్టు ఏపీకి జీవనాడి అని సీఎం చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టు వల్ల 7.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు అందుబాటులోకి వస్తుందన్నారు. 28 లక్షల మందికి తాగునీరు, 960 మెగావాట్ల విద్యుదుత్పత్తి సాధ్యపడుతుందన్నారు. విశాఖ పారిశ్రామిక అవసరాలు, తాగునీటికి 23 టీఎంసీలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. " పోలవరం, అమరావతి రాష్ట్రానికి రెండు కళ్లు. పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానం చేస్తే రాష్ట్రానికి గేమ్ ఛేంజర్ అవుతుంది. పట్టిసీమ ద్వారా కృష్ణా నదికి అనుసంధానం చేశాం. రాబోయే రోజుల్లో నేరుగా కృష్ణా నుంచి నాగార్జున సాగర్ కెనాల్‌కు అనుసంధానం చేయాలి. గొల్లపల్లి రిజర్వాయర్ వస్తే చాలా వరకు ఇబ్బంది ఉండదు. వెలిగొండ ఇరిగేషన్‌కు కూడా నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుంది. అక్కడి నుంచి బనకచర్లకు నీటిని తీసుకెళ్లొచ్చు.

**రేయింబవళ్లు పని చేశాం..** " 2014 నుంచి 2019 వరకు రేయింబవళ్లు పని చేశాం. ముందుజాగ్రత్త చర్యతో 2014లో సీఎం కాగానే ఏడు ముంపు మండలాలు ఇవ్వకపోతే

..2వ పేజీలో

# పోలవరం ఏపీకి జీవనాడి..!!

**(మొదటిపేజి తరువాయి)** ప్రమాణం చేయనని చెప్పా. మొదటి కేబినెట్ పట్టుకొని 7 మండలాలు ఇచ్చిన తర్వాతే పార్లమెంట్ సమావేశాలు ఏర్పాటు చేశారు. ఒక్క రోజులో స్పిల్ ఛానల్‌లో 32,215 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ వేసి గిన్నిస్ రికార్డు కూడా బ్రేక్ చేశాం. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లు రెండూ పూర్తి చేశాం. డయాఫ్రం వాల్‌ను 414 రోజుల్లో పూర్తి చేశాం. 2కి.మీ పొడవుతో దాదాపు 100 మీటర్ల డయాఫ్రం వాల్‌కు కూడా శ్రీకారం చుట్టాం. ప్రతి పనిని పీపీఏ, సెంట్రల్ వాటర్ కమిషన్ అనుమతిస్తూ వచ్చారు. 72 శాతం పనులు పూర్తి చేశాం. 28 సార్లు క్షేత్ర పరిశీలన చేశా. 82 సార్లు వర్చువల్‌గా సమీక్షలు చేశా. సోమవారాన్ని పోలవరంగా చేసుకొని సమీక్షలు చేశాం. గత ప్రభుత్వం 2019లో అధికారంలోకి రాగానే పోలవరం కాంట్రాక్టర్‌ను మారుస్తామని చెప్పారు. బలవంతంగా 2019 జులైలో నోటీసులిచ్చి సైట్ నుంచి వెళ్లిపోవాలని ఆదేశాలిచ్చారు. 15 నెలల పాటు ఎలాంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదు. రివర్స్ టెండరింగ్ పేరుతో ప్రాజెక్టును సర్వనాశనం చేశారు. 50 లక్షల క్యూసెక్కుల నీళ్లు డిశ్చార్జ్‌కు మనం నిర్మాణాలు చేశాం. ఆగస్టు, అక్టోబరులో వరదలకు డయాఫ్రం వాల్ పూర్తిగా దెబ్బతింది. దాని తర్వాత పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేశారు. పట్టించుకోలేదు. అసమర్థత, అవగాహనరాహిత్యం, అవినీతి, కుట్ర, అన్నీ కలిపి ప్రాజెక్టును నాశనం చేశారు." అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రూ.4కే వేడి వేడి
# చికెన్ బిర్యానీ..

భారీగా క్యూ కట్టిన జనం..

**అసలే చలికాలం.. ఆపై ఏదైనా వేడివేడిగా తినాలని అనిపిస్తుంది. సరిగ్గా ఓ హెూటల్ ఇదే అనుకుంటున్నట్టు ఉంది.. ఓపెనింగ్ ఆఫర్ కింద నాలుగు రూపాయలకే బిర్యానీ అని అనౌన్స్ చేసింది.. అంతే.. ఇంకేముంది..**



అసలే చలికాలం.. అందులో వేడి వేడి చికెన్ దమ్ బిర్యానీ గుమగుమలాడితే నోరూరుతుంది కదా..! అది కూడా కేవలం నాలుగు రూపాయలకే మంచి చికెన్ దమ్ బిర్యాని ఇస్తే..! ఇక చెప్పేదేముంది.. అందరూ ఆ రెస్టారెంట్ వైపు పరుగు తీశారు. ఏకంగా ఫ్యామిలీ ఫ్యామిలీలే క్యూ కట్టారు. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, మహిళలు అనే తేడా లేకుండా నాలుగు రూపాయల బిర్యానీ కోసం పోటీ పడడంతో ఆ క్యూ లైన్ కాస్త కిలోమీటర్లు చేరింది. ఇదిగో ఈ లైన్ అంతా ఏదో కొత్త సినిమా రిలీజ్ అయిందని సినిమా టికెట్ల కోసం కాదు.. భక్తితో దేవుడి దర్శనం కోసం గుడిలో క్యూలైన్ అంతకంటే కాదు.. ఇది కేవలం బిర్యాని కోసం మాత్రమే. ఇంతలా ఎగబడి గంటలకొద్దీ వేచి చూస్తున్న వీరంతా వేడివేడి బిర్యానీ తినాలని అనుకున్నారు. అది కూడా వందల్లో అయితే ఈ మాత్రం ఉండదు మరి.. కేవలం ఓపెనింగ్ ఆఫర్‌లో నాలుగు రూపాయలకే బిర్యానీ ప్యాకెట్ ఆఫర్ ఇవ్వడంతో క్యూ కట్టారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సమీపంలో ఓ హెూటల్ ప్రారంభోత్సవం జరిగింది. నిర్వాహకులు నాలుగు రూపాయలకి చికెన్ బిర్యానీ ప్యాకెట్ ఆఫర్ ప్రకటించారు. జనం భారీగా తరలివచ్చారు. బిర్యానీ ప్యాకెట్ కోసం ఫ్యామిలీ ప్యాక్ సిద్ధమైపోయింది. దీంతో ఒక్కొక్కరికి ఒక్కొక్క ప్యాకెట్ మాత్రమే కండిషన్ పెట్టారు. రోడ్డుపై రద్దీ పెరగడంతో పోలీసులు రంగంలోకి దిగాల్సి వచ్చింది.

## బంగ్లాదేశ్‌లో దాడులపై...
# భారత్ గళం విప్పాలి

**(మొదటిపేజి తరువాయి)** హిందూ, క్రిస్టియన్‌లపై జరుగుతున్న దాడులపై భారత ప్రభుత్వం గళం విప్పాలి. ఆ దేశంతో మాట్లాడి పరిస్థితిని చక్కదిద్దేందుకు అక్కడి ప్రభుత్వాన్ని కోరాలి" అని అన్నారు. విజయ దివస్ సందర్భంగా 1971 యుద్ధంలో అమరులైన వారికి లోక్‌సభ వేదికగా సెల్యూట్ చేశారు. ఆనాటి తూర్పు పాకిస్థాన్ (నేటి బంగ్లాదేశ్) పరిస్థితిని ఇందిరాగాంధీ ధైర్యంగా చక్కదిద్దారని కొనియాడారు. ప్రియాంకా బ్యాగ్ అందరి దృష్టిని ఆకర్షించింది. దానిపై 'పాలస్తీనా' అని ఇంగ్లీష్‌లో రాసి ఉంది. ఇజ్రాయెల్ దాడులతో దుర్భర పరిస్థితులను అనుభవిస్తోన్న పాలస్తీనా ప్రజలకు సంఘీభావంగా ఆమె దానిని తీసుకువచ్చారు. ఇదిలా ఉంటే.. బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్‌హసీనా దేశం విడిచివెళ్లిన తర్వాత బంగ్లాలో హిందూ మైనార్టీలపై దాడులు పెరిగిపోతున్నాయి. ముఖ్యంగా ఇస్కాన్‌కు చెందిన చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుతో పరిస్థితి మరింత దిగజారింది. ఆయనకు న్యాయసాయం అందించడంపై కూడా ఆందోళనలు నెలకొన్నాయి. దీనిపై ఇటీవల విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ మాట్లాడుతూ.. దాడులను నివారించడానికి ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వం మైనారిటీలు, హిందువుల భద్రతకు తగిన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఈవిషయంపై ఇటీవల భారత విదేశాంగశాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ బంగ్లాదేశ్‌కు వెళ్లి అక్కడి నేతలతో చర్చలు జరిపారన్నారు.

## రాజధాని రైతుల సమస్యలకు
# త్వరలోనే పరిష్కారం


**(మొదటిపేజి తరువాయి)** మాట్లాడారు. గత ప్రభుత్వం అమరావతిని నాశనం చేయాలని ఆర్-5 జోన్ తీసుకొచ్చిందని ఆరోపించారు. ఆర్-5 జోన్‌లో పట్టాలిచ్చిన పేదలకు గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో స్థలాలిస్తామని చెప్పారు. సుప్రీంకోర్టులో రాజధానిపై ఉన్న కేసులు పరిష్కరించేలా ముందుకెళ్తున్నట్లు పేర్కొన్నారు. మరో 9 నెలల్లో అమరావతిలో అధికారులకు నివాసాలు అందుబాటులోకి తెస్తామన్నారు. గతంలో చెప్పిన విధంగానే రాజధానిని తప్పకుండా పూర్తిచేస్తామని.. మూడేళ్లలో ఇది సాధ్యం కానుందన్నారు. ఇప్పటికే రూ.20 వేల కోట్ల పనులకు సంబంధించిన టెండర్లకు సీఆర్‌డీఏ ఆమోదం లభించిందని.. నాలుగైదు రోజుల్లో టెండర్ల ప్రక్రియ ప్రారంభమవుతుందని మంత్రి నారాయణ చెప్పారు.

# నకిలీ ప్రొఫైల్స్.. నిజమైన నష్టాలు..!

## వాట్సాప్ డీపీ తో 5 లక్షలు స్వాహా..

**సాధారణంగా స్నేహితులంటే అమితమైన ప్రేమ ఉన్నవారు అడగంగానే ఏదైనా చేసేస్తారు. అందులో భాగంగానే పాపం ఈ స్నేహితుడు తన స్నేహితుడి ఫోటో ఉన్న వాట్సాప్ నుంచి డబ్బులు అవసరం అంటూ మెసేజ్ రావడంతోనే 500000 పంపేశాడు. తీరా అది స్నేహితుడు కాదని తెలుసుకుని అవాక్కయ్యాడు.. వినటానికి మరి విడ్డూరంగా ఉన్న.. నిజమైన ప్రేమ గుడ్డిది అన్నట్లు...**

మోసపోయేవారు ఉంటే మోసం చేసేవారికి హద్దే లేదు. ఈ మధ్యకాలంలో మోసపోయిన తర్వాత గాని ఇలా కూడా మోసం చేస్తారా అనేలా ఉన్నాయి ప్రస్తుత రోజుల్లో జరుగుతున్న




మోసాలు తాజాగా అలాంటి ఘటనే ఒకటి కృష్ణా జిల్లా గుడివాడలో చోటు చేసుకుంది సాధారణంగా స్నేహితులంటే అమితమైన ప్రేమ ఉన్నవారు అడగంగానే ఏదైనా చేసేస్తారు. అందులో భాగంగానే పాపం ఈ స్నేహితుడు తన స్నేహితుడి ఫోటో ఉన్న వాట్సాప్ నుంచి డబ్బులు అవసరం అంటూ మెసేజ్ రావడంతోనే 500000 పంపేశాడు. తీరా అది స్నేహితుడు కాదని తెలుసుకుని అవాక్కయ్యాడు.. వినటానికి మరి విడ్డూరంగా ఉన్న.. నిజమైన ప్రేమ గుడ్డిది అన్నట్లు ఈ ఐదు లక్షలు పోయాక గాని స్నేహం కూడా గుడ్డిదే అన్న సామెత గుర్తుకొచ్చిందంట పాపం... కృష్ణ జిల్లా పెదపారుపూడి మండలం వెంట్రుప్రగడ గ్రామానికి చెందిన సత్యనారాయణకు అమెరికాలో ఓ మిత్రుడు ఉన్నాడు వీరిద్దరి మధ్య నిత్యం ఎప్పుడూ ఆర్థిక లావాదేవీలు జరుగుతూనే ఉంటాయి అందులో భాగంగానే నిన్న సడన్గా ఓ నెంబర్ నుంచి తన మిత్రుడి డీపీ ఉన్న వాట్సాప్ మెసెంజర్ లో ఓ మెసేజ్ వచ్చింది వెంటనే ఫోన్ చేసిన సత్యనారాయణ తన స్నేహితుడు డబ్బులు కావాలని చెప్పడంతో మాట్లాడింది తన మిత్రుడే అనుకుని ఫోన్ పే ద్వారా రెండు లక్షలు మరో ఎకౌంటు నుంచి మరో మూడు లక్షలు ట్రాన్స్ఫర్ చేశాడు.. డబ్బులు వేసిన వెంటనే తన అమెరికా మిత్రుడికి కాల్ చేశాడు ఇంతలోనే అసలు విషయం తెలుసుకుని కంగుతున్నాడు%ొ% మెసేజ్ వచ్చిన ఫోన్ కి కాకుండా తను రెగ్యులర్ గా మాట్లాడే ఫోన్ నెంబర్ ద్వారా స్నేహితుడికి కాల్ చేయడంతో ఆ కాల్లో మాట్లాడిన అసలైన మిత్రుడు అసలు నేను డబ్బులు అడగలేదని సమాధానం చెప్పడంతో ఒక్కసారిగా షాక్కు గురయ్యాడు వెంటనే తను ఫోన్ పే చేసిన నెంబర్కు కాల్ చేయగా ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ రావడంతో తను మోసపోయినట్లు గ్రహించాడు వెంటనే పోలీసులు ఆశ్రయించాడు.. ఈ మధ్యకాలంలో ఇలాంటి మోసాల సంఖ్య విపరీతంగా పెరిగిపోయింది ఫేస్బుక్ ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్ ఫేక్ ఐడి లు క్రియేట్ చేసుకుని తెలిసిన వారి ప్రొఫైల్ ఫొటోస్ పెట్టుకుని స్నేహితులు లాగా డబ్బులు అడగడం ట్రెండ్ అయిపోయింది ఈ మోసాల సంఖ్య పెరిగిపోవడంతో ఈ మధ్యకాలంలో వాటిని గుర్తించిన పబ్లిక్ చాలామంది వారి ఫేక్ అకౌంట్స్ గురించి వారే ఫోటో తీసి ఇది ఫేక్ అకౌంట్ ఎవరన్నా నా పేరుతో డబ్బులు అడిగితే ఇవ్వొద్దు అంటూ ప్రచారం చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది ఈ మోసాలు పబ్లిక్ కి తెలిసిపోవడం వారు అలెర్ట్ అవ్వటంతో డబ్బులు సరిగ్గా రాక సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త పందాలు ఎంచుకుంటున్నారు అందులో భాగంగానే ఇప్పుడు టెలిగ్రామ్ వాట్సాప్ మెసెంజర్లలో లింకులు మెసేజ్లు పెడుతూ అమాయకులను తమ వలలోకి వేసుకుని మోసం చేస్తున్నారు ఇక మోసపోయేవారు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన తమ జేబులకు చిల్లు పెట్టుకోవాల్సిందే ఒకటి కాదు రెండు కాదు లక్షల్లో కొల్లగొడుతున్న కేటుగాళ్ల చేతిలో పడ్డాక తిరిగి రూపా రాదంటున్నారు పోలీసులు కాబట్టి డబ్బులు పోగొట్టుకోవడానికి ముందే అప్రమత్తంగా ఉండాలి తప్ప పోయిన తర్వాత పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరిగి ఉపయోగం లేదంటూ హెచ్చరిస్తున్నారు..

# హైదరాబాద్ గజగజ..

## ఆరేళ్ల తర్వాత మళ్లీ విజృంభిస్తున్న చలిపులి!

ఆరేళ్ల తర్వాత మళ్లీ హైదరాబాద్ లో చలి పులి విజృంభిస్తుంది. ఓ వైపు చలితో జనాలు అల్లాడిపోతుంటే.. మరోవైపు నానాటికీ పడిపోతున్న గాలినాణ్యత డేంజర్ బెల్స్



మోగిస్తున్నాయి. దీంతో జనజీవనం ప్రశ్నార్థకంగా మారింది. ఆదివారం సిటీలో దాదాపు 300 AQI నమోదైంది. సోమవారం మధ్యాహ్నం నాటికి గాలి నాణ్యత కాస్త కోలుకుంది..

**హైదరాబాద్, డిసెంబర్ 16:** హైదరాబాద్‌లో ఉష్ణోగ్రతలు భారీగా పడిపోయాయి. అల్పపీడన ప్రభావంతో ఉదయం, రాత్రి వేళల్లో చలిపంజా విసురుతోంది. గత ఆరేళ్లలో ఎన్నడూ లేనంతంగా కనిష్టానికి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. దీంతో ప్రజలు గజగజ వణికిపోతున్నారు. చలితీవ్ర వల్ల రాత్రి 9 గంటల తర్వాత హైదరాబాద్ నగరంలో చాలా వరకు రోడ్లు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఉదయం 7 గంటల తర్వాతగానీ ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావడం లేదు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 10 డిగ్రీల లోపు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా భీంపూర్‌లో అత్యల్పంగా 6.3 డిగ్రీల సెల్సియస్ నమోదైంది.

# భూమి లేని నిరుపేద కుటుంబాలకు రూ.12 వేలు

**(మొదటిపేజి తరువాయి)** పేరుతో రూ.5,893 కోట్ల రుణాలుండగా.. భారాస సర్కారు పదేళ్లలో రూ.95,462 కోట్లు తెచ్చిందని వివరించారు. 2014లో కార్పొరేషన్ల పేరుతో ఎలాంటి రుణాలు లేకపోయినా భారాస హయాంలో నాన్ గ్యారంటీతో రూ.59,414 కోట్ల అప్పులు చేశారని విమర్శించారు. ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, మధ్యాహ్న భోజనం, ఆసుపత్రులు, ఉద్యోగుల పీఎఫ్, వేతనాలు, కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.40,154 కోట్లుగా చూపించారని వివరించారు. ఇలా అన్ని రకాల అప్పులు, బకాయిలు కలిపి 2024 మార్చి నాటికి రూ.7,11,911 కోట్లు అప్పుగా చెల్లించాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఇప్పటివరకు రూ.54,118 కోట్ల కొత్త అప్పు తెచ్చి.. రూ.66,772 కోట్ల పాత రుణాలు,



వడ్డీలను చెల్లించిందని స్పష్టం చేశారు. అప్పులకు 2014 నాటికి ఏటా రూ.6,400 కోట్లే తిరిగి చెల్లించాల్సి ఉండేదన్నారు. కానీ భారాస పదేళ్లలో చేసిన రుణాలకు గాను.. ఏటా రూ.66 వేల కోట్లకు పైగా అసలు, వడ్డీ కట్టాల్సిన దుస్థితి తెచ్చారని దుయ్యబట్టారు. ఇంత దారుణంగా ప్రజలపై భారం మోపిన భారాస తప్పుడు ప్రచారం చేస్తోందని, హరీశ్‌రావు, కేటీఆర్‌లు పచ్చి అబద్ధాలు చెబుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఏడాది పాలనలో తాము రూ.21 వేల కోట్లు రుణమాఫీ చేశామని వెల్లడించారు. ఏడాదిలో రూ.50,913 కోట్లకు పైగా రైతులకు ఖర్చు చేశామని, శాసనసభలో ఈ లెక్కలు చూపించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

## ఆత్మలపై రుణాలు.. ఇదేంటని రికవరీ ఏజెంట్లు ఇంటికి వెళ్లగా..
# బయటపడ్డ విస్తుపోయే నిజాలు

**ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టలేడంటారు. అలాగే జరిగింది ఓ ఫైనాన్స్ కంపెనీలో.. అదునుగా భావించిన ఓ ఘరానా ఉద్యోగి పని చేస్తున్న కంపెనీనే బురిడీ కొట్టించాడు. లోన్‌ల పేరిట ఏకంగా ఆరు కోట్లకు టోకరా పెట్టేసి పరారయ్యాడు.**




అలా ఇలా కాదు ఏకంగా చనిపోయిన వారి పేరు మీద హౌస్ లోన్లు తీసుకొని.. వాటికి ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి ఇటు పని చేస్తున్న సంస్థను అటు నమ్మిన స్నేహితులను ఆ ఘనుడు నట్టేట్ట ముంచేశాడ. ఈ ఘటన మంచిర్యాల జిల్లాలో చోటు చేసుకుంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలో చోళా ఫైనాన్స్ కంపెనీలో ఫీల్డ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఓ వ్యక్తి బినామీ పేర్లతో ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించి సుమారు రూ.6 కోట్లు కాజేశాడు. అలా ఇలా కాదు ఏకంగా చనిపోయిన వారి పేరు మీద కూడా లోన్లు తీసుకుని ఆ సంస్థకే షాక్ ఇచ్చాడు. లోన్ రికవరీ కోసం సదరు సంస్థ ఏజేంట్లు లోన్లు తీసుకున్నట్టుగా చెప్తున్న వారి ఇంటికి వెళ్లడంతో అసలు బండారం బయటపడింది. మీ ఇంటాయన రూ. 25 లక్షలు మీ ఇంటిపై లోన్ తీసుకున్నాడని.. ఇన్ టైంలో ఈఎంఐ చెల్లించడం లేదని నిలదీశారు. దీంతో అవాక్కైన సదరు కుటుంబ సభ్యులు.. అసలు తాము ఏ సంస్థలో లోన్ తీసుకోలేదని.. మీరు చెప్తున్న వ్యక్తి చనిపోయి ఏళ్లు గడుస్తున్నాయని.. చనిపోయిన వ్యక్తి ఎలా లోన్ తీసుకుంటాడని ఏజేంట్లను కుటుంబ సభ్యులు నిలదీయడంతో అసలు భాగోతం బట్టబయలైంది. మంచిర్యాల జిల్లా చెన్నూరు మండలంలోని కత్తరశాల కిష్టంపేట గ్రామాలలోని పలువురు మృతులతో పాటు పలువురు వ్యక్తుల పేరున కత్తర శాల గ్రామానికి చెందిన ప్రవీణ్ అనే వ్యక్తి చోళా ఫైనాన్స్ సంస్థలో బాధితులకు , బాధితుల కుటుంబ సభ్యులకు సమాచారం లేకుండానే గృహ రుణాలు తీసుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు.ఇటీవలే ఆ ఫైనాన్స్ సంస్థ సిబ్బంది కిష్టంపేట గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఇంటికి వెళ్లి ఆయన పేరున ఉన్న రూ.25 లక్షలకు సంబంధించిన మంత్లీ ఈఎంఐ చెల్లించాలని కోరగా.. రుణం పొందిన వ్యక్తి కుటుంబ సభ్యులు షాక్ అయ్యారు. రెండేళ్ల క్రితం చనిపోయిన వ్యక్తి ఇప్పుడు లోన్ తీసుకోవడం ఏంటని లోన్ రికవరీ ఏజెంట్లను నిలదీశారు. దీంతో ఆందోళనకు గురైన రికవరీ ఏజెంట్లు సంస్థలో ఆరా తీయగా కత్తరశాల గ్రామానికి చెందిన తమ సంస్థ ఉద్యోగి ప్రవీణ్.. దాదాపు 15 మంది పేరున ఇదే స్టైల్‌లో లోన్లు తీసుకున్నాడని.. ఏకంగా ఆరు కోట్ల పైగా అక్రమంగా రుణాలు పొందాడని తేలింది. దీంతో అలర్ట్ అయిన బాధితులు సదరు వ్యక్తిని నిలదీయగా.. డబ్బుల ఆశతో అలా చేశానని.. మన్నించాలని మీ డబ్బులు మీకు తిరిగి ఇచ్చేస్తానంటూ పెద్దల సమక్షంలో ఒప్పుకున్నాడు. భూములకు సంబందించిన పేపర్లు తీసుకొస్తానని చెప్పి అక్కడి నుంచి ఇంటికి బయలు దేరిన ప్రవీణ్.. ఫోన్ స్విచ్ ఆప్ చేసి బాధితుల కళ్లు గప్పి అక్కడి నుండి పరారయ్యాడు. దీంతో బాధితులు అటు పోలీసులకు ఫిర్యాదు చేయలేక.. ఇటు ఈఎంఐలు కట్టలేక ఆందోళనకు గురవుతున్నారు. చెన్నూర్ మండలంలోని కత్తరశాల, కిష్టంపేట గ్రామాలకు చెందిన 15 మందికి పక్కా భవనాలు ఉన్నట్లుగా ఫేక్ ఫొటోలు డాక్యుమెంట్లతో ఒక్కొక్కరి పేరున రూ.25 లక్షల నుంచి రూ.30 లక్షల రుణాలు తీసుకోగా.. బినామీ పేర్లతో రుణాలు తీసుకొని కోట్లాది రూపాయల మోసం చేసిన ఆ నిందితుడుపై చోళా ఫైనాన్స్ సంస్థ యాజమాన్యం ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అక్రమ రుణాల వ్యవహారంలో సంస్థకు చెందిన కీలక సభ్యుల హస్తం ఉందన్న ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. మరో వైపు ఈ ఘటనపై ఇటు బాధితులు కానీ అటు సంస్థ యాజమాన్యం కానీ పోలీసులను సంప్రదించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. పోలీసులు మాత్రం.. ఆర్థిక మోసాలకు పాల్పడే వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. రుణాలు ఇప్పిస్తామని చెప్పి డాక్యుమెంట్లు అడిగితే ఎవరికి ఇవ్వవద్దని.. ఫేక్ డాక్యుమెంట్లు క్రియేట్ చేసి ఇలాగే తప్పుడు పద్దతిలో రుణాలు తీసుకొని మోసం చేసే ఛాన్స్ ఉందని పోలీసులు చెప్తున్నారు. చోళా కంపెనీ హౌస్ లోన్ మోసాలపై మాకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని బాధితులు ఫిర్యాదు చేస్తే విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని సీఐ రవీందర్ తెలిపారు

## తెలంగాణలో హరిత విప్లవం దిశగా
# కీలక అడుగులు..

### సీఎం రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం..!

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయ్యింది. స్వరాష్ట్రంలో పదేళ్లుగా ఎదురే లేదనుకున్న గులాబి పార్టీని ఓడించి, తెలంగాణకు రెండో ముఖ్యమంత్రిగా రేవంత్



రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఇక అంతే దూకుడుగా రేవంత్ రెడ్డి పాలనలో దూసుకుపోతున్నారు. ఈ క్రమంలోనే సుస్థిర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ కోసం కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు సీఎం. ప్రపంచవ్యాప్తంగా సవాలుగా మారుతోన్న వాతావరణ మార్పులను అధిగమించేందుకు రేవంత్ రెడ్డి ఈ దిశగా అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగానే పర్యావరణ పరిరక్షణపై దృష్టి సారించారు. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పునరుద్ధరణ, పునరుత్పాదక ఇంధనం తోపాటు తెలంగాణకు పచ్చదనం భవిష్యత్ తరాలకు అందించేందుకు కీలక ముందడుగు వేశారు. పర్యావరణ పునరుద్ధరణలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ముఖ్యమైన ప్రాజెక్టుల్లో సరస్సులు, చెరువుల పునరుద్ధరణ ప్రధానమైంది. ఒకప్పుడు చెరువులకు, సరస్సులకు పెట్టింది పేరైన భాగ్యనగరంలో కబ్జాల కారణంగా చెరువులు, కుంటలు కుదించుకుపోయి, ఉనికిని కోల్పోతున్నాయి. ఈ నేపథ్యంలో రేవంత్ రెడ్డి అధికారంలోకి రాగానే హైడ్రా పేరుతో ప్రత్యేక వ్యవస్థను ప్రవేశపెట్టారు. దీంతో చెరువుల్లోని అక్రమ కట్టడాలను పని పడుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరు 75 చెరువుల పునరుద్ధరణకు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్ మహానగరం పరిధిలోని మొత్తం 2000 చెరువుల రూపురేఖలు మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా నిర్జీవమైన నీటి వనరులను పునరుద్ధరించనున్నారు. జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడంతో పాటు భూగర్భ జలాలు నిండేలా ప్రణాళికలు చేస్తున్నారు. వలస పక్షులను తిరిగి తెలంగాణ గడ్డపై విహరించేలా ప్లాన చేస్తున్నారు. చెరువులకు కొత్త శోభ తీసుకురావడంతో ఫ్లెమింగోలు, రెడ్ బ్రెస్టెడ్ ఫ్లైక్యాచర్ వంటి జాతులకు చెందిన పక్షులు తిరిగిరావాలని భావిస్తున్నారు. పర్యావరణ పునరుద్ధరణతో పాటు మానవాళికి ఎంతో ప్రయోజనం చేకూర్చనుందని ప్రకృతి ప్రేమికులు అభిప్రాయపడుతున్నారు. జీవ వైవిధ్యానికి సరైన చిరునామా అమీన్‌పూర్ చెరువు. రకరకాల పక్షులు, జంతువులకు నిలయం ఇది. ఏకంగా 350 ఎకరాల్లో విస్తరించిన అమీన్‌పూర్ చెరువు.. పెద్దచెరువు, కొత్తచెరువు, కొమ్ముచెరువు అనే మూడు చెరువుల గొలుసుకట్టు. ఇంత పెద్ద చెరువును కబ్జాలకు గురైంది. పెద్ద చెరువు నుంచి తూముల ద్వారా వచ్చే నీటిని సైతం కబ్జాదారులు మూసివేశారు. కొత్త చెరువును దాదాపు ఆనవాళ్లు లేకుండా చేశారు. ఈ మధ్య పెద్ద చెరువుకు సబంధించిన అలుగు, తూములు మూసివేయడంతో వర్షం వచ్చినప్పుడు ఇళ్లలోకి నీరు చేరి ఇబ్బందిపడుతున్నారు అమీన్‌పూర్ వాసులు. దీనికితోడు పశుపక్షాదులకు నిలయమైన అమీన్‌పూర్ వలస పక్షులు అంతరించిపోతున్నాయి. చెరువు వద్దకు రావడమే మానేశాయి. ఈ నేపథ్యంలో చెరువుల పరిరక్షణకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. పర్యావరణాన్ని కాపాడి భవిష్యత్ తరాలకు అందించాలని సంకల్పించారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమీన్‌పూర్ చెరువు వద్ద కనిపించిన అరుదైన రెడ్ ఫ్లైక్యాచర్‌కు సంబంధించిన చిత్రాన్ని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా పంచుకున్నారు. పర్యావరణ పునరుద్ధరణ కోసం సాగుతోన్న కార్యక్రమాలకు ఇది సాక్ష్యమని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. అమీన్ పూర్ చెరువుకు పూర్వవైభవం రావటమే కాకుండా.. జీవ వైవిధ్యం కూడా తిరిగి సంతరించుకుంది. ఇందుకు నిదర్శనమే.. ఫ్లైక్యాచర్ లాంటి అరుదైన జాతి పక్షులు ఇక్కడికి విచ్చేయటమే అని సీఎం రేవంత్ పేర్కొన్నారు.

## విద్యుత్ చార్జీలు తగ్గించాలి - సిపిఎం

**చిలమత్తూరు డిసెంబర్ 16సూర్య న్యూస్ :** ట్రూఅప్ చార్జీల పేరిట విద్యుత్ చార్జీలు పెంచడాన్ని వ్యతిరేఖిస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ లో సిపిఎం



ఆధ్వర్యంలో రైతులు విద్యుత్ బిల్లులను దగ్ధం చేశారు. ఈ మేరకు సిపియం నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే ట్రూ అప్ చార్జిలతో ప్రజకి కరెంటు షాక్ ఇచ్చారని అన్నారు. ట్రూ అప్ చార్జిల పేరిట రాష్ట్రం లో 12 వేల కోట్లు పేద ప్రజలపై భారం మోపుతున్నారని అన్నారు. తక్షణమే ట్రూ అఫ్ చార్జిలు ప్రజలపై మోపడం తగదన్నారు. ఈ కార్యక్రమం లో సీపియం జిల్లా నాయకులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మండల కార్యదర్శి వెంకటేష్, రామచంద్ర, నాగరాజు, రహమంతుల్లా, అశ్వత్థరెడ్డి , రజీయాబాను,సావిత్రమ్మ,మాబుజాన్, తదితరులు పాల్గోన్నారు.

### క్షరవేగంగా నందమూరి నగర్ నందు

## రోడ్డు పనులు ప్రారంభం





**నంద్యాల డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** స్థానిక నందమూరి నగర్ నందు న్యాయశాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు NMD ఫరూక్ ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి NMD ఫిరోజ్ ఆదేశాల మేరకు క్షరవేగంగా రోడ్డు పనులు ప్రారంభించిన తాటికొండ బుగ్గ రాముడు నందమూరి నగర్ నందు జరిగిన సెమీ క్రిస్మస్ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి NMD ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో యేసు ప్రభువు నామ ధ్యాన మందిరం చర్చి వ్యవస్థాపకుడు పాస్టర్ సురేష్ కుమార్ ఫిరోజ్ అన్న ని అన్న మా చర్చికి వెళ్లడానికి సరిగ్గా రోడ్డు లేదు పాములు తేళ్లు వంటి విష సర్పాలు చర్చిలోనికి సంభవిస్తున్నాయి అన్నా అని విన్నపించుకున్నారు ఫిరోజ్ అన్న వెంటనే స్పందించి అక్కడే ఉన్న 38వ వార్డు ఇన్చార్జి తాటికొండ బుగ్గరాముడు కి చెప్పగా ఆయన వెంటనే ఫిరోజ్ అన్న మాట ప్రకారం ఫిరోజ్ ఆదేశాలతో వెంటనే రోడ్డు పనులు క్షరవేగంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అధ్యక్షులు నందము బాబురావు ,ఇన్చార్జి మరాఠి సూరి ,పాస్టర్ సురేష్ కుమార్, తాటికొండ మహేష్ బాబు నరేష్ తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు...

## ఆరోగ్యానికి చాలా ఉపయోగం

**సి. బెలగల్ డిసెంబర్ 16 సూర్యన్యూస్** మండల కేంద్రంలోని మండల రెవిన్యూ కార్యాలయం నందు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఉన్న సందర్భంగా



మండల వ్యవసాయ అధికారి మల్లేష్ సార్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకం కేంద్రం ప్రారంభించడం జరిగింది. మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని కొండాపురం,ముడుమాల,కంపాడు గ్రామాల పరిధిలో ప్రకృతి వ్యవసాయ పద్ధతులలో పండించిన ఉత్పత్తులను ప్రతి సోమవారం స్థానిక ఎమ్మార్ కార్యాలయం నందు అమ్మడం జరుగుతుందని, కావున మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని విషరహిత కూరగాయలు మరియు ఆకుకూరలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు రవిసాగర్,శేఖర్, ఐసిఆర్పిలు తరుణ్,రాహుల్,రమేష్,పరుష వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఫీజులకు సంబంధం లేకుండా విద్యార్థులకు...

## హాల్ టికెట్ ఇవ్వాలి:ఎస్ఎఫ్ఐ

**హిందూపురం డిసెంబర్ 16సూర్య న్యూస్ :** స్థానిక పట్టణం లోని డిగ్రీ కళాశాల యాజమాన్యలు ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న కళాశాల యాజమాన్యాలపై



చర్యలు తీసుకోవాలి అని ఎస్ ఫ్ ఐ నాయకులు సోమవారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్య క్షుడు బాబావలి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా డిగ్రీ ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు ఫస్ట్ సేమ్ పరీక్షలు ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభమవుతున్నాయి డిగ్రీ విద్యార్థులకు పరీక్ష రాయడానికి హాల్ టికెట్ ఇవ్వాలంటే కళాశాల ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని విద్యార్థులకు డిగ్రీ కళాశాల యాజమాన్యాలు వేధిస్తున్నాయి. అని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ ని కళాశాల యాజమాన్యాల అకౌంట్లోకి వేస్తామని జీవో ఇచ్చి ప్రకటించిన విద్యార్థులకు ఫీజులు కట్టమని ఇబ్బందులు గురి చేయడం జరుగుతున్నది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రవేట్ డిగ్రీ కళాశాల పైన యూనివర్సిటీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం గా డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు దిలీప్, అజయ్, సురేష్, నరేష్, సాగర్, హరి,తదితరులు పాల్గొన్నారు.

### సమాచార హక్కు చట్టం...

# కార్యకర్తల క్యాలెండర్ ఆవిష్కరణ







**హొళగుంద డిసెంబర్ 16 సూర్య న్యూస్:** సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ను సమాచార హక్కు కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆవిష్కరించారు. హొళగుంద మండలంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ బాల నరసింహులు,తహశీల్దార్ సతీష్, ఎంపీడీఓ విజయ లలిత లు వారి వారి కార్యాలయాల్లో క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వడ్డే విశ్వనాథ్ రాజ్ , వెంకట గిరి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ప్రభుత్వ నిధులు దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే పనితీరు, కార్యక్రమాలను తెలుసుకోవచ్చన్నారు. వ్యక్తిగత సమాచారం మినహా, ప్రభుత్వ అధికారుల పనితీరును ప్రశ్నించే హక్కు కేవలం సమాచార హక్కు చట్టం 2005 ద్వారా ప్రతి భారతీయ పౌరుడికి ఉంటుందన్నారు. సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ను అన్ని రూపాలుగా ప్రజలకు అవగాహన కలిగించే సమాచార హక్కు చట్టం సభ్యులను ఆయా శాఖల అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు సాక్షి నాగప్ప, ఆంధ్ర ప్రభ రవికుమార్, సూర్య (వెలుగు)మహబూబ్ బాషా, ఆంధ్ర అక్షర మహేష్ గౌడ్ ,వార్తా ముదస్సర్, ఏబీఎన్ నాగరాజు, పెద్దహ్యాట మల్లయ్య, మల్లికార్జున, వేణు, కృష్ణ, గాది, పంపా, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబాన్ని పరామర్శించిన...

## మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ





**తుగ్గలి డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని రాంపల్లి గ్రామంలో గత పది రోజుల కిందట వైయస్సార్సీపి నాయకుడు కోటేశ్వర్ రెడ్డి గుండెపోటు తో చనిపోవడం జరిగింది. వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మా పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోటేశ్వర్ రెడ్డి గారు కుటుంబానికి వైయస్సార్సీపి పార్టీ ఎల్లప్పుడూ తోడుగా ఉంటుందని ఆమె తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి పార్టీ నాయకులు రాంపల్లి నాగభూషణ్ రెడ్డి,తుగ్గలి శ్రీనివాసరెడ్డి,మోహన్ రెడ్డి,రాతన మోహన్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.

### కురువ సుశీలమ్మ మృతి పట్ల...

## ఎమ్మెల్యే విరుపాక్షి ప్రగాఢ సానుభూతి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్:** జిల్లా లోని ఆలూరు నియోజకవర్గం లోని ఆలూరు మండలం మొలగవల్లి గ్రామంలోని కురువ సుశీలమ్మ మరణించారని



తెలుసుకున్న ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి సోమవారం వారి స్వగృహానికి వెళ్లి సుశీలమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే విరుపాక్షి మాట్లాడుతూ సుశీలమ్మ కుటుంబ సభ్యులకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఆ భగవంతుడు సుశీలమ్మ కుటుంబ సభ్యులకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మొలగవల్లి శశికళ కృష్ణమోహన్ దంపతులు, గ్రామ సర్పంచ్, వైకాపా నాయకులు కార్యకర్తలు బి.వి.ఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని హాహుతికి మామిడి తోట దగ్ధం

**బుక్కరాయసముద్రం : డిసెంబర్ 16 సూర్య న్యూస్:** మండల పరిధిలోని కొర్రపాడు గ్రామంలో వెంకట కొండ అనే రైతు వి మామిడి తోట మధ్యాహ్నం రెండు గంటలకు నిప్పు



అంటుకొని 14 ఎకరాలు డ్రిప్పు ఐదు సంవత్సరాలు వయసు గల మామిడి చెట్లు కాలిపోయాయి. లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి నమామిడి చెట్లు కాలిపోవడంతో రైతు ఆవేదన చెందాడు ప్రభుత్వం వెంటనే ఎకరాకు నష్టపరిహారం లక్ష రూపాయలు చెల్లించి డ్రిప్పు పైపులు సహకారం అందించాల్సిందిగా సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేఈ తోటను సందర్శించి ప్రభుత్వం ద్వారా రైతుకు రైతుకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు .ఈ కార్యక్రమంలో పళ్ళతోటలు రైస్ సంఘం జిల్లా కార్యదర్శి వి శివారెడ్డి రైస్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ కులాయప్ప రైతు సంఘం మండల సెక్రెటరీ అధ్యక్ష కార్యదర్శులు శ్రీనివాసులు సంజీవరెడ్డి పుల్లయ్య నెట్టికల్లు పాల్గొన్నారు.

## తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు

### వినూత్న అగ్రి టెక్ వారి ఉత్పత్తులు

**సి. బెళగల్ డిసెంబర్ 16 సూర్య న్యూస్** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం





వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి,పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి"మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె.కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా c.బెలగల్ మండలంలోని తిమ్మాందొడ్డి, సంఘాల గ్రామాలలో ఆయన రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు గురించి వివరించారు. సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అలాగే అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి"వారు రైతులకు అందించే సేంద్రీయ జీవన ఎరువులైనా"యోధ సేంద్రియ ఎరువులు, యోధ CMS, జీవన్ గోల్డ్, రైతుమిత్ర, ప్రణయ్,గ్రో హై గ్రాన్యూల్స్,గ్రో హై లిక్విడ్, డెల్టా ప్రో,తులిప్,యువరాజ్,డైనమైట్, జనని, ట్రిగర్ II, టర్బో II, KGF6, రోషిని, ఉజ్వల్ II, త్రిసూల్, ధర్మవీర్ మొదలైనవి.

### ఎల్లార్తి వాటర్ స్కిన్ ద్వారా పల్లెలకు తాగునీటి సరఫరాను

## పంపిణీ చేయండి

### - యువ నేత ఎస్కే గిరి

**హొళగుంద డిసెంబర్ 16 సూర్య న్యూస్:** మండలంలోని చిన్నహేట, పెద్దహేట, బీజీహళ్లి, కోగిలతోట, సమ్మతగేరి, ముగమానగొంది తదితర గ్రామాలకు గత వారం రోజుల నుండి



నీటి సరఫరా జరగడంలేదని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్థానికంగా ఆయా గ్రామాలకు నీటి సరఫరా చేసే కార్మికులను వివరణ కోరగా 12 నెలలుగా ప్రభుత్వం తమకు వేతనాలు చెల్లించటం లేదని అందుకే తాము ఇబ్బందులో ఉన్నట్లుగా వారు పేర్కొన్నారు. అయితే సదరు అధికారులు మాత్రం గ్రామాలకు నీటిని సరఫరా చేయటం కోసం ట్యాంకుల ద్వారా సరఫరా చేస్తున్నారని అయితే గ్రామస్తులకు మాత్రం ఆ నీరు తాగినందుకు వీలుగా లేదని వారు ఆవేదన వ్యక్తపరుస్తున్నారని అన్నారు. దీనికి స్పందించిన ఎల్లార్తి యువనేత ఎస్కే గిరి సదరు సమస్యపై ఆలూరులో డి ఈ మల్లికార్జున కు కలిసి ఆయా గ్రామాలలో నెలకొన్న తాగునీటి సమస్యను వివరించారు. అంతేకాకుండా ఎల్లార్తి వాటర్ స్కీం నుండి నీటి కొరత ఏర్పడుతున్న గ్రామాలకు నీటిని సరఫరా చేయాలని విన్నవించారు. అలాగే వెంటనే కార్మికుల జీతాలను పంపిణీ చేసి వారు తిరిగి విధులలో చేరేలా చర్యలు చేపట్టాలని సూచించారు ఈ కార్యక్రమంలో హొళగుంద సిద్దలింగ, అంజినప్ప శీను తదితరులు పాల్గొన్నారు.

# రాగోలపల్లిలో విజయ్ దివస్ వేడుకలు

**తాళ్ళపూడి డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రాగోలపల్లిలో సోమవారం విజయ్ దివస్ నిర్వహించబడినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దున్నా దుర్గారావు తెలిపారు ఈ సందర్భంగా విజయ్ దివస్ గురించి ప్రధానోపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు 1971లో ఇండో పాక్ యుద్ధం జరిగింది భారత్ పాకిస్తాన్ మధ్య యుద్ధం డిసెంబర్ 3న ప్రారంభమై 13 రోజులు జరిగి డిసెంబర్ 16న ముగిసింది ఈ యుద్ధంలో పాక్ సైన్యం భారత సైన్యం చేతిలో ఓడిపోయి 93వేల మంది సైనికులతో పాకిస్తాన్ భారత్ యెదుట లొంగిపోయింది ఫలితంగా తూర్పు పాకిస్తాన్, బంగ్లాదేశ్ లు పాకిస్తాన్ చేతిలో నుండి విముక్తి కూడా పొందాయి పాకిస్తాన్



భారత్ చేతిలో చిత్తు చిత్తుగా ఓడిపోయి లొంగిపోయిన కారణంగా ప్రతియేటా డిసెంబర్ 16న భారతదేశం విజయ్ దివస్ ను నిర్వహిస్తుంది అని వివరించారు భారత్ పాకిస్తాన్ ను ఓడించిన ఈరోజును మనం ఆచరిస్తున్నాము అని అన్నారు విద్యార్థులు, దేశ పౌరులు అందరూ భారత్ విజయాలను గుర్తుచేసుకుంటూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించుకోవాలి అని అన్నారు తద్వారా భారత్ విజయాలను స్మరణకు తెచ్చుకుంటూ మన చుట్టూ ఉన్న నలుగురికీ తెలపాలన్నారు.

సూర్య
మంగళవారం 17 డిసెంబర్, 2024

### ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# పలు సేవా కార్యక్రమాలు






**దుత్తలూరు డిసెంబర్ 16సూర్య న్యూస్** మండల పరిధిలోని ఎడ్డమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రాపురంలో గల చర్చి విశ్వాసులకు సంఘ కాపరి పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు గారి ఆలోచన మేరకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. అలాగే కొడవలూరు మండలం, రాజుపాలెం మండలం కాలువకట్ట మరియు బుచ్చిరెడ్డి పాలెం, ఇసుక పాలెం పంచాయతీ రాయలసీమ కాలనీ మరియు పొలినాయుడు చెరువు గ్రామంలో గల చర్చి సంఘ విశ్వాసులకు స్థానిక సంఘ కాపరి మార్టిన్ బాబు, పాస్టర్ జీవన్ పాల్, పాస్టర్ లూకా ఆలోచన మేరకు పంపిణీ చేయడం జరిగిందని ఈఎంసీ ఫౌండేషన్ కార్యనిర్వాహకులు పి ఎడ్వర్డ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చలి తీవ్రతను బట్టి పేదలకు దుప్పట్లు మరియు నూతన సంవత్సరపు క్యాలెండర్స్ పంపిణీ చేశామని అన్నారు.అలాగే రానున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా మహిళలకు చీరలు పంపిణీ చేశామని అన్నారు .ఈ కార్యక్రమాల్లో స్థానిక సంఘ కాపరులు, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి మండల పూజ కార్యక్రమానికి

# విరాళం అందజేత

**గోరంట్ల డిసెంబర్ 16సూర్య న్యూస్** పట్టణ కేంద్రంలో గల దామర ఒడ్డు వద్ద వెలసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ మండల పూజా కార్యక్రమానికి గోరంట్ల మండలం నార్సింపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పెయ్యాల శివారెడ్డి 116000



రూపాయల విరాళాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈనెల 22-12-2024 వ తేది ఆదివారం మండల పూజా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అలాగే గత ఎనిమిది సంవత్సరాలుగా మండల పూజా కార్యక్రమానికి పెయ్యాల శివారెడ్డి కుటుంబ సభ్యులు మండల పూజా కార్యక్రమానికి విరాళాన్ని అందజేస్తూ ఆలయ అభివృద్ధికి ఎంతో తోడ్పడుతున్నా వారికి వారి కుటుంబ సభ్యులకి శ్రీ అయ్యప్ప స్వామి ఎల్లవేళలా ఆ కుటుంబానికి ఆశీస్సులు అందజేయాలని వారు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పెయ్యాల శివారెడ్డిని ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో దుశ్యాలవతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ గురుస్వామి రుశేంద్ర, గుంతపల్లి గురుస్వామి నరసింహులు,కమిటీ సభ్యులు బాల రంగయ్య,రాజశేఖర్ రెడ్డి, ల్యాబ్ రామకృష్ణారెడ్డి,కృష్ణమాచారి, ఆలయ అకౌంటెంట్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకులలో మౌలిక వసతులను కల్పించాలి

### గుంతకల్లు నియోజకవర్గ సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్

**గుంతకల్లు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** గుంతకల్లు మండల తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి కి కాంగ్రెస్ పార్టీ గుంతకల్లు నియోజకవర్గ




సమన్వయకర్త దౌల్తాపురం ప్రభాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని పెట్రోల్ బంకులలో మౌలిక వసతులు కల్పించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గుంతకల్లు పట్టణంలోని పెట్రోల్ బంకు లలో వినియోగ దారులకు మౌలిక సదుపాయాల కల్పనకు గాను ప్రతి పెట్రోల్ బంకులలో ముందర భాగాన బోర్డులు ఏర్పాటు చేయాలని అలాగే పేట్రోల్ డిజిల్ కొలతల విషయమై ఖచ్చితమైన ప్రామాణిక పాటించాలని అలాగే వినియోగదారుల వాహనాలకు గాలినింపే పరికరాలు ఏర్పాటు చేయాలనీ మరియు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి వినియోగదారులకు ఉపయోగపడే విధంగా చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ అధ్యక్షులు తగరం రామాంజినేయులు, సీనియర్ నాయకులు పి.లక్ష్మి నారాయణ యాదవ్, సీనియర్ నాయకులు షేక్ మహబూబ్ బాషా, బి. రామచంద్ర, దాసరి రవికుమార్, కమాన్ తిమ్మారెడ్డి, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

### సిఎమ్ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన

# భూక్యా ప్రవీణ్ నాయక్. సీతారాం రెడ్డి

**మహబూబాబాద్ డిసెంబర్ 16 సూర్య న్యూస్:-** బయ్యారం మండలంలోని కొత్తపేట ఎస్సి కాలనీ కి చెందిన కదారి రాకేష్ కు సిఎమ్ఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ద్వారా





9,500,గంధంపల్లి బీసీ కాలనీ చెందిన పల్లెపర్తి లక్ష్మి16,500 ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తూ నిరుపేద కుటుంబాలకు సహాయ సహకారం అందిస్తున్న మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాలతో సొసైటీ డైరెక్టర్ జూలకంటి సీతారాం రెడ్డి,మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భుఖ్యప్రవీణ్ నాయక్ ఇద్దరు కలిసి 26,000 రూపాయల చెక్కుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బాధితులు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీస్ గంగావతి గోపాల్,బొమ్మకంటి రాంబాబు,బోడ సాయిక్రిష్ణ,కొల్లిపాక రవి,పుల్లూరి బాలరాజు, ధారా రఘుపతి,ఉల్లోజు సైదులు,మాచర్ల సుక్కయ్య,మరికంటి శ్రీను,గుగులోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# రవెన్యూ సదస్సును నిర్వహించుట మరియు కుట్టుమిషన్ కార్యక్రమం

**కొవ్వూరు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం గ్రామస్థాయిలో భూముల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటుచేసిన రెవిన్యూ సదస్సులలో భాగంగా కొవ్వూరు గ్రామంలో ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులో పాల్గొన్న కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , ఈ కార్యక్రమంలో గ్రామ రెవెన్యూ పరిధిలోని భూ సమస్యలను బాధితుల నుండి అడిగి తెలుసుకుంటున్నారు ఈ సమావేశానికి టుమెన్ కమిటీ మెంబర్స్, మరియు ఎన్డీఏ నాయకులు, అధికారులు పాల్గొన్నారు మరియు కొవ్వూరులోని మున్సిపల్ కార్యాలయం వెనుకగల సచివాలయంలో రోటరీ క్లబ్ అఫ్ రాజమహేంద్రవరం ఐకాన్స్ వారి ఆధ్వర్యంలో కోల్ ఇండియా లిమిటెడ్ వారి సౌజన్యంతో ఉచిత కుట్టుమిషన్ల శిక్షణా కార్యక్రమం ప్రారంభించిన కొవ్వూరు నియోజకవర్గ






శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు , మున్సిపల్ చైర్పర్సన్ భావన రత్న కుమారి , టుమెన్ కమిటీ సభ్యులు కంటమణి రామకృష్ణ , రోటరీ క్లబ్ చైర్మన్ తీగల రాజా ,మాజీ మున్సిపల్ చైర్మన్ చిన్ని , రోటరీ క్లబ్ యం డి ఇమ్మణ్ణి వెంకట్రోటరీ సెక్రటరీ ఆఫ్ రాజమహేంద్రవరం సురేష్ గారు మరియు ఎన్డీఏ నాయకులు పాల్గొన్నారు.

### నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత కంప్యూటర్ శిక్షణ

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్:** ఆలూరు నియోజకవర్గ కేంద్రంలోని ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ





ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా ఈనెల 20 నుండి ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ అందించడానికి ఏర్పాట్లు చేసినట్లు సంస్థ నిర్వాహకులు తెలిపారు. 30 సీట్లు మాత్రమే ఉన్న ఈ శిక్షణ కార్యక్రమంలో ఈనెల 20 నుండి కొత్త బ్యాచ్ కు శిక్షణ ప్రారంభమవుతుందని వారన్నారు. ఇంటర్, డిగ్రీ, డిప్లొమా పూర్తిచేసిన యువతీ యువకులు ఈ శిక్షణకు అర్హులని, శిక్షణకు ఆసక్తి కలిగిన యువతీ యువకులు ఈనెల 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఆలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సంస్థ సిబ్బంది తెలిపారు. మరిన్ని వివరాలకు పద్మశాలి ఈరేష్ మొబైల్ 9010003132 నంబరును సంప్రదించాలని వారు కోరారు.

### మాలాధారులకు సామూహికంగా...

# ఇరుముడి కట్టిన యాకయ్య గురుస్వామి

**మణుగూరు డిసెంబర్ 16 సూర్య న్యూస్:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకుడైన అయ్యప్ప స్వామి మాల ధరించి 41 రోజులు స్వాత్వికాహారం తీసుకుంటూ, ఏకభుక్తా





భోజనం చేస్తూ కఠిననియమాలను పాటించి దీక్ష కాలం పూర్తి చేసిన స్వాములకు యాకయ్య గురుస్వామి ఆదివారం సామూహికంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో స్వయం బుగా వెలసిన శ్రీశ్రీశ్రీ నీలకంఠేశ్వరస్వామి ఆలయంలో యాకయ్య గురుస్వామి అయ్యప్ప మాల ధరించిన 50 మంది స్వాములకు ఇరుముడి కడుతుంటే స్వామియే శరణం అంటూ అయ్యప్ప శరణాలతో ఆలయం ప్రతిధ్వనించింది. మునుపు ఎన్నడు లేని విధంగా శివాలయంలో జన జాతర తలపించి అయ్యప్ప శరణాలతో మారుమ్రోగింది. అనంతరం మాలాధారులకు ప్రత్యేకంగా తయారు చేసిన ప్రసాదాలు స్వాములు, భక్తులు స్వీకరించారు. ముందుగా శివాలయం పీఠంలో నిత్య పూజలో భాగంగా గణపతి, సుబ్రమణ్యం, నెయ్యాభిషేక ప్రియుడు నారికెళ్లస్వాములకు అష్టోత్తర నామాలతో గురుస్వామి విద్యాసాగర్ రెడ్డి గురుస్వామి యాకయ్యతో పూజలు చేయించారు. కఠిన నియమాలను ఆచరించి (41 రోజులు) మండల దీక్ష కాలం పూర్తి చేసిన మాలాధారులు అయ్యప్ప స్వామికి ఎంతో ప్రీతికరమైన అభిషేక ప్రియుడికి ఇరుముడి నెయ్యి సమర్పించేందుకు వివిధ వాహనాల్లో శబరిమలై బయలుదేరారు.

# కూటమి ప్రభుత్వం వచ్చాక 16 ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చాం

### నూతన ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** గత ప్రభుత్వం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోకు ఒక బస్సు కాదు.. ఒక టైరు కూడా తీసుకొచ్చిన పాపాన పోలేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక



ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా 6 నెలలలో నాలుగు సార్లు 16 కొత్త ఆర్టీసీ బస్సులను తీసుకొచ్చామని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం ఎమ్మిగనూరు ఆర్టీసీ డిపోలో 4 కొత్త బస్సులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారంగా కూటమి ప్రభుత్వం త్వరలోనే ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్టాండ్ అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ అమర్నాథ్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### శ్రీ రంగనాథ స్వామి ఆలయ పరిసరాల పచ్చదనం పెంపునకు

# డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ సహకారం

**పులివెందుల డిసెంబర్16 సూర్య న్యూస్:** పులివెందులలోని ప్రఖ్యాత మధ్య రంగాంగా పిలవబడుతున్న శ్రీ రంగనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో పచ్చదనం పెంచడంతోపాటు



ఆహ్లాదకరంగా పరిసరాలు తీర్చిదిద్దేందుకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ ముందుకు వచ్చింది. ఆలయ ప్రాంగణంలో పిచ్చి మొక్కలు, గడ్డి పెరగడంతో డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివశంకర్ స్వచ్ఛందంగా తన స్వంత ఖర్చులతో వాటిని తొలగించేందుకు ముందుకు వచ్చారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి ,ఈవో వెంకటరమణ ఆధ్వర్యంలో శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు, సిఇఓ అల్లం రంగనాయకులు పర్యవేక్షణలో గడ్డి మొక్కల నివారణకు సోమవారం ఉదయం శ్రీకారం చుట్టారు. డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ శివశంకర్ గారు పిచికారి మందును ఉచితంగా పంపిణీ చేసి తన వ్యక్తులతో ఆలయ పరిసరాలలో గడ్డి మొక్కల నివారణ మందును పిచికారి చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ శివశంకర్ మాట్లాడుతూ ఆలయ పరిసరాలను అందంగా తీర్చిదిద్దేందుకు డాక్టర్ ఆర్ఎస్ఎస్ రీసెర్చ్ ఫౌండేషన్ కృషి చేస్తుందని తెలిపారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో వెంకటరమణ అలాగే శ్రీ రంగనాథ ట్రస్ట్ చైర్మన్ అల్లం చిన్న రంగనాయకులు తదితరులు తనను సంప్రదించి విషయం తెలియజేయడంతో ఆలయంలో ఆహ్లాదకరంగా మొక్కల పెంపకం, వాటి సంరక్షణకు సంబంధించిన సహాయ సహకారాలను తాను అందజేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సోమేపల్లి కృష్ణ రాజేష్ శర్మ, శ్రీ రంగనాథ ట్రస్ట్ సభ్యులు మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ భక్తాంజనేయ స్వామికి విశేష పూజలు

**చాగల్లు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మండలంలో ఉన్న చాగల్లు మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ భక్తంజనేయ స్వామి వారి ఆలయం లో హనుమత్ వ్రత మహొత్సవాల్లో బాగంగా 4 వ రోజ సోమవారం స్వామి వారి కి విశేషంగా అభిషేకములు మరియు సహాస్ర సింధూరం పూజా 1108, అరటి పళ్లు తో ఆంజనేయ స్వామి వారి కి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొన్నారు శ్రీభక్తంజనేయ ఆలయ కమిటీ సభ్యులు దగ్గర ఉండి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు పూజా అనంతరం ప్రసాదం భక్తులందరికీ పంచారు.



# కొవ్వూరులో పొట్టి శ్రీ రాముల వర్ధంతి

**కొవ్వూరు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** పొట్టి శ్రీ రాములు వర్ధంతిని ఆదివారం నాడు కొవ్వూరులోఉన్న లక్ష్మీ కేఫ్ సెంటర్ నందు ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో పొట్టి



శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు కొవ్వూరు ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 56 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి మనకు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పరిచిన మహనీయుడుఅని స్వాతంత్ర సమర యోధుడని భారతదేశం కోసం జైలు శిక్ష కాదు ఉరిశిక్షకి కూడా సిద్ధపడిన మహనీయుడని అన్నారు ఈ కార్యక్రమము లో పొట్టి శ్రీ రాముల వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.

# పల్లె ప్రజలకు తాగునీటి వసతి కల్పించండి - బిజెపి డిమాండ్

**హొళగుంద డిసెంబర్ 16 సూర్య న్యూస్:** మండలంలోని పలు పల్లెలలో గత వారం రోజులుగా ప్రజలు తాగు నీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని పల్లె ప్రజల తాగునీటి ఎద్దడిని వెంటనే పరిష్కరించాలని మండల బిజెపి సమన్వయకర్త ఏ.ఈ.ఎన్. ప్రసాద్, జనరల్ సెక్రటరీ మహేష్,మండల వైస్ ప్రెసిడెంట్ జాన్టి వీరేష్, ఉలిగన్న తదితరులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా సోమవారం వారు మాట్లాడుతూ మండలంలోని పెద్దహేట, చిన్నహేట, సమ్మతగేరి, సులువాయి తదితర గ్రామాలలో తాగునీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. అంతేకాకుండా వారికి సరైన సమయంలో పరిశుభ్రమైన నీరు అందటం లేదని అందువల్ల వారు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఆయా గ్రామాలకు పక్కనే



చెరువులు ఎల్ఎల్సీ కాలువ ఉన్న గ్రామస్తులు మాత్రం తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కోవటం ఎంతో నిరాశను కలిగిస్తుందన్నారు. అంతేకాకుండా కిలో మీటర్ల మేర కాలినడకన ,ఎడ్లబండ్లలో, టు వీలర్ వాహనాలపై నీటిని తీసుకురావాల్సిన పరిస్థితి నెలకొన్నదని ఎద్దేవ చేశారు. ఇప్పటికైనా సదరు అధికారులు గ్రామస్తులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారికి సరైన సమయంలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని లేకపోతే బిజెపి పార్టీ తరపున ఆందోళన చేయవలసి ఉంటుందని హెచ్చరించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### ఏజెన్సీలో గిరిజనేతరులు ఇండ్ల నిర్మాణాలపై ఎల్టిఆర్ కేసుల పేర్లతో బ్లాక్ మెయిల్ చేస్తున్న వారిపై

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**లంబాడ కుల సంఘ నేతలు**

**మహబూబాబాద్ డిసెంబర్ 16 సూర్య న్యూస్:-** బయ్యారం మండలం కేంద్రంలోని లంబాడి కుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం సమావేశం నిర్వహించారు.ఈ



సమావేశంలో ధారవత్ నాగు తదితరులు మాట్లాడుతూ మండలంలో పలు సమస్యలు, గిరిజనేతరుల ఇండ్లపై ఎల్టిఆర్ కేసులు వెయ్యడంపై ఏజెన్సీ చట్టాలను సాకుగా చూపి గిరిజనేతరులను బెదిరింపులకు గురిచేయడం బాధకరమని అన్నారు.ఎవరి స్థలాల్లో వాళ్ళు ఇల్లు కట్టుకుంటుంటే కొంతమంది గిరిజన సంఘాల పేర్లతో కేసులు పెడుతూ బ్లాక్ మెయిల్ చేయడంపై ద్వాజమేత్తారు..గత నెల రోజుల నుండి గిరిజనేతరులకు నోటీసులు పంపించి వారి పేర్లను సోషల్ మీడియాలో పెట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు.గిరిజనేతరులకు ఈ ప్రాంతంలో జీవించే హక్కు లేదనడం రాజ్యాంగ విరుద్ధమని,స్వాంతంత్ర్యం రాకముందు,గిరిజనులు ,గిరిజనేతరులు అన్నదమ్ములా వాలే ఉన్నారని అన్నారు.ఎల్టీ ఆర్ కేసులు ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల భూమి గిరిజనేతరుడు ఆక్రమిస్తే ఎల్టీ ఆర్ వర్తిస్థుందని. గిరిజనేతరుల నిర్మాణాలపై గిరిజన మూడో వ్యక్తి ఎల్టీ ఆర్ కేసుల వెయ్యడం పైన అధికారులు స్పందించవలసిన అవసరం లేదని న్యాయస్థానమే చెబుతుంది. అక్రమ నిర్మాణలు జరిగితే చట్టం అధికారులు చూసుకుంటారని తెలిపారు. మండలంలో గిరిజనుల ముసుగులో,ఎల్టీ ఆర్ కేసులంటే ఎవరు భయపడాల్సిన అవసరం లేదని అన్నారు.ఎవరు బ్లాక్ మెయిల్ చేసిన ఉండాలని, ధైర్యంగా ఉండాలని కోరారు. ,గిరిజనులు ,గిరిజనేతరుల మధ్య చిచ్చు పెట్టే వారిపై అధికారులు చట్ట పరంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బానోతు రాము నాయక్, భూక్య రాములు నాయక్, భూక్యా రవినాయక్ ,భూక్య నరేష్, బానోతు రాజేష్, గుగులోతు నర్సింగ్, చంటి, సరిరాం, సంజీవ, చంద్రు, కిరణ్, వినోద్, తదితరులు పాల్గొన్నారు.

### ఆలూరు నియోజకవర్గం...

# ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**అల్లీపీర స్వామి ని దర్శించుకున్న ఆలూరు తెదేపా ఇంచార్జివీరభద్ర గౌడ**

**ఆలూరు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** పట్టణం లో చెరువులో వెలసిన గుడికల్లు అల్లీపీర స్వామి వారిని దర్శించుకున్న, ఆలూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వీరభద్ర గౌడ




గుడికల్లు అల్లీపీర స్వామి దేవాలయ నిర్వాహకులు మరియు భక్తాదులు ఆహ్వానం మేరకు, ముఖ్య అతిధులుగా హాజరై అల్లీపీర స్వామి వారి ఆశీస్సులు మరియు తీర్థ ప్రసాదలు తీసుకు న్నారు. అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్టం అభివృద్ధి చెందుతుందని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని అభగవంతుణ్ణి కోరుకున్నానని అన్నారు భక్తులు ప్రతి నెల పౌర్ణమికి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి అన్నతర్పణ కార్యక్రమం జరుగుతుంది అని కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సాలె సాబ్, రామదుర్గం గౌస్, గురుస్వామి, షేక్షావలి, నరసన్న, ములుగవల్లి కిష్టప్ప, బండయ్య, నిలకంఠ, అరికెర రాజన్న, భక్తాదులు మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, బీవీజీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఈ నెల 19కి వాయిదా పడిన పేర్ని నాని సతీమణి జయసుధ

# ముందస్తు బెయిల్ పిటీషన్

**కృష్ణా/మచిలీపట్నం బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** 185 టన్నుల రేషన్ బియ్యాన్ని మాయం చేశారని పేర్ని నాని సతీమణి జయసుధపై బందరు తాలుకా పీఎస్ కేసు



నమోదు. ఈ కేసులో గత శుక్రవారం జిల్లా కోర్టులో ముందస్తు బెయిల్ పిటీషన్ దాఖలు చేసిన పేర్ని జయసుధ బెయిల్ పిటీషన్ ను తొమ్మిదవ అదనపు జిల్లా కోర్టుకు బదిలీ చేసిన జిల్లా జడ్జి తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి కోర్టులో విచారణకు వచ్చిన బెయిల్ పిటీషన్ పోలీసుల నుండి సీడీ ఫైల్ రాకపోవటంతో విచారణను 19కి వాయిదా వేసిన న్యాయమూర్తిగత వారం రోజులుగా అజ్ఞాతంలోకి వెళ్లిన పేర్ని నాని కుటుంబం పేర్ని నాని కుటుంబ సభ్యుల కోసం విస్తృతంగా గాలిస్తున్న పోలీసులు వారి ఆచూకీ కోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసినట్టు సమాచారం..పేర్ని నాని సన్నిహితుల కాల్ డేటాలను పరిశీలిస్తున్నట్టు సమాచారం.


# కోడూరులో టిడిపికి భారీ

**టిడిపి ని వీడి జనసేనకు చేరిన పలువురు ప్రముఖులు**

**జనసేన పార్టీకండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మండలి**

**కోడూరు మండలంలో టిడిపికి ఎదురు దెబ్బ**

**టిడిపిని వీడి జనసేన లోకి పలువురు ప్రముఖులు**



**కృష్ణా /కోడూరు బ్యూరో డిసెంబర్ 16సూర్య న్యూస్ :** కోడూరు మండలంలో టిడిపికి భారీ షాక్ తగిలింది. నీటి సంఘాలు ఎన్నికలు ముగిసిన మరుసటి రోజునే టిడిపి పార్టీని వీడిన జనసేన పార్టీలోకి చేరారు.మాజీ డిసిసిచెర్మన్,,టీడీపీ నాయకులు కాగిత రామారావు ,టిడిపి సీనియర్ నాయకులు బడే భావనారాయణ, వి కొత్తపాలెం టిడిపి సీనియర్ నాయకులు, (మాజీ పిఎసియస్అధ్యక్షులు )రేపల్లె మాధవరావు (అన్న కుమారుడు )వి కొత్తపాలెం నీటి సంఘం అధ్యక్షులు రేపల్లె రవీంద్రబాబు,, కోడూరు మండలమాజీటీడీపీ ఉపాధ్యక్షురాలు దేవనభోయిన కనకదుర్గ ప్రస్తుత సర్పంచ్ (భర్త )దేవనభోయిన వెంకటేశ్వరరావు, హంసలదీవి మాజీ సర్పంచ్ విజ్జినేని శివాజీలుజనసేన పార్టీ లో చేరిన్నారు.

### అసైన్మెంట్ కమిటీ ద్వారా మాదిగలకు కేటాయించిన భూములకు రక్షణ కల్పించడంలో

# రెవెన్యూ అధికారులు విఫలం

**పత్తికొండ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ఎస్ ధర్నా**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్:** అసైన్మెంట్ కమిటీ ద్వారా మాదిగలకు కేటాయించిన భూములకు రక్షణ కల్పించడంలో రెవెన్యూ అధికారులు విఫలమయ్యారని కర్నూలు జిల్లా పత్తికొండ రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ కార్యాలయం వద్ద ఎమ్మార్పీఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టి ఆర్డిఓ భరత్ నాయక్ కు వినతి పత్రం సమర్పించటం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొందిమడుగుల టిఎం రమేష్ మాదిగ మాట్లాడుతూ కర్నూలు జిల్లా క్రిష్ణగిరి మండలం మాదాపురం గ్రామంలోని సర్వే నంబర్ 759/%ఖ% 700/1 విస్తీర్ణం 43 ఎకరముల 23 సెంట్లు మాదిగలకు అసైన్మెంట్ కమిటీ ద్వారా ప్రభుత్వం కేటాయించిన 22%ఖ% నిషేధిత భూమిని రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో కుమ్మక్కై ఉద్దేశపూర్వకంగా ప్రముఖ పారిశ్రామికవేత్త ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు 43 ఎకరముల 23 సెంట్లు భూమి వెబ్ ల్యాండ్ నందు అడంగల్ 1 బి ఎక్కించి నేరపూరితమైన కుట్రకు పాల్పడి పట్టాదారులకు రెవెన్యూ అధికారులు మోసం చేశారని ఆయన మండిపడ్డారు.అక్రమాలకు పాల్పడిన వారిపై క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని కర్నూలు జిల్లా కలెక్టర్ ను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలిసి వినతి పత్రం సమర్పించామన్నారు. స్పందించిన కలెక్టర్ పత్తికొండ ఆర్డిఓ కు విచారణ జరిపి మాదిగలకు కేటాయించిన భూములకు



సర్వేయర్ ద్వారా హద్దులు ఏర్పాటు చేసి, నివేదికను సమర్పించాలని ఆర్డిఓ రామలక్ష్మి కి సిఫారసులు పంపడమైనదని, కలెక్టర్ రంజిత్ భాష సిఫారసుల మేరకు ఆర్డిఓ క్రిష్ణగిరి తాసిల్దార్ కు మాచాపురం గ్రామంలోని మాదిగలకు కేటాయించిన అసైన్మెంట్ భూమికి తక్షణమే సర్వే ద్వారా హద్దులు ఏర్పాటు చేసి రక్షణ కల్పించి చర్యలు తీసుకొని రిపోర్టును ఆర్డీవో కార్యాలయానికి పంపాలని సిఫారసులు పంపితే ఆర్డీవో కలెక్టర్ సిఫారసులను క్రిష్ణగిరి తాసిల్దార్ పాటించకుండా అక్రమార్కులతో కుమ్మక్కై బాధితులకు మోసం చేస్తూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నారనీ, ఆరోపించారు .ఈ నేపథ్యంలో బాధితులకు న్యాయం చేసి అండగా ఉండాలని ఆయన డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్డిఓ భరత్ నాయక్ కు సమర్పించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు మాచాపురం గిడ్డయ్య మాదిగ, జిల్లా అధికార పార్టీ రామాంజనేయులు మాదిగ, ఆలూరు నియోజకవర్గం ఇంచార్జ్ పెద్దరాజు మాదిగ, పత్తికొండ మండలం అధ్యక్షుడు రంగన్న మాదిగ, వెల్దుర్తి మండలం అధ్యక్షుడు మద్దిలేటి మాదిగ ,తుగ్గలి మండలం అధ్యక్షుడు హరి మాదిగ, చిప్పగిరి మండలం అధ్యక్షుడు ప్రభాకర్ మాదిగ, దేవనకొండ మండలం కార్యదర్శి ఎలీషా మాదిగ, పత్తికొండ నియోజకవర్గం కార్యదర్శి రామకొండ లక్ష్మన్న మాదిగ ,పత్తికొండ నియోజకవర్గం అధికార ప్రతినిధి టి ఎం రాజశేఖర్ మాదిగ రాంపల్లి గ్రామం ఎంఆర్పిఎస్ఎస్ నాయకులు రామకృష్ణ మాదిగ తుగ్గలి మండలం కార్యదర్శి ప్రకాష్ మాదిగ ఎమ్మార్పీఎస్ఎస్ సలహాదారుడు యోసేపు మాదిగ తుగ్గలి మండలం కార్యదర్శి జొన్నగిరి నాగరాజు మాదిగ ఆంజనేయులు మాదిగ జాను మాదిగ తదితరులు పాల్గొన్నారు.

### రాజకీయాలకు అతీతంగా...

# గ్రామాల అభివృద్ధి

**ఎన్నికల సమయంలోనే రాజకీయాలు మిగిలిన సమయమంతా అభివృద్ధిపైనే దృష్టి**

**వెల్వడంలో సీసీ డ్రెయిన్ల పనులు ప్రారంభించిన శాసనసభ్యులు కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్** రాజకీయాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని, ఎన్నికల సమయంలోనే రాజకీయాలు తప్ప, మిగతా సమయం



అంతా అభివృద్ధిపైనే దృష్టి పెడుతున్నట్లు మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. మైలవరం మండలం వెల్వడం గ్రామంలో సిమెంటు డ్రైనేజీ నిర్మాణ పనులకు శాసనసభ్యులు కృష్ణప్రసాదు సోమవారం శంకుస్థాపన చేశారు. వెల్వడం గ్రామ ప్రముఖులు దాత డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి సొంత నిధులతో గ్రామం మొత్తం నూరుశాతం మిగిలిపోయిన సిమెంట్ డ్రెయిన్లను నిర్మించనున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు పాల్గొన్నారు. వెల్వడం గ్రామ ప్రముఖులు లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ లకిరెడ్డి జయప్రకాష్ రెడ్డి కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ జన్మభూమిపై మమకారంతో తన స్వగ్రామమైన వెల్వడంలో ప్రవాస భారతీయులు లకిరెడ్డి హనిమిరెడ్డి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. మైలవరం నియోజకవర్గ ప్రజల తరపున హనిమిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లకిరెడ్డి కుటుంబ సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో ఇతర గ్రామాల్లో కూడా ప్రవాస భారతీయులు ముందుకు వచ్చి వారి స్వగ్రామాల అభివృద్ధికి చేయూతనందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అదుపుతప్పి గుంటలోకి దూసుకెళ్లిన కార్

# త్రుటిలో తప్పిన ప్రమాదం


**ఎన్టీఆర్ బ్యూరో డిసెంబర్16 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, భీమవరం గట్టు, టోల్గేట్ సమీపంలో సోమవారం అదుపు తప్పి గుంటలోకి దూసుకెళ్లిన షిఫ్ట్ డిజైర్ కార్. వివరాల్లోకి వెళితే. విజయవాడ నుండి హైదరాబాద్ వెళు



_న్న ఏపీ16 ఎఫ్.జె 2020 నెంబర్ గల షిఫ్ట్ డిజైర్ కార్ నేషనల్ హైవే 65 జాతీయ రహదారి, భీమవరం గట్టు, టోల్గేట్ సమీపంలో కార్ అదుపుతప్పి రహదారి ప్రక్కన ఉన్న గుంటలోనికి దూసుకు వెళ్ళింది. అదృష్టం కొద్దీ ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. ఈ ప్రమాదానికి కారణం నిద్ర మత్తులో డ్రైవింగ్ చేయడం వల్లనే అని అక్కడ ఉన్న స్థానికులు తెలిపారు.

## నీలకంఠేశ్వర స్వామి మహా రథోత్సవం ఆహ్వాన శుభలేఖ

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 16 సూర్య న్యూస్** ఎమ్మిగనూరు పట్టణంలో జనవరి 15 తేదీన జాతర సందర్భంగా వంశపారంపర్య ధర్మకర్త మాచాని.నాగరాజు నీల మురళీధర్



ఆనవాయితీ ప్రకారం స్వామివారి కల్యాణ శుభలేఖను దేవస్థానము నందు స్వామివారికి సమర్పించి పూజల అనంతరం మొదటి ప్రథమ శుభలేఖను కామర్తి చల్లానా చిన్న విరుపాక్షప్ప పెద్ద కుమారుడైన రాజశేఖర్ కు ఇవ్వడం జరిగినది ఇందులో పాల్గొన్నవారు వంశస్తులైన మాచాని .శివశంకర్, శ్రీకాంత్, హనుమేష్, హరిశేఖర్,శివకేశవ,చంద్రశేఖర్ , మరియు కుల బాంధవులైన మాచర్ల తిమ్మప్ప,గడిగే .మోహన్,సరళ సురేష్,గడిగే మోహన్,ఉపేంద్ర, మోని మునిరెడ్డి,కామర్తి గోవిందప్ప,ఎం .లక్ష్మన్న ,సత్య,లోకప్ప,బండా శ్రీనివాసులు,నాగిరెడ్డి,మరియు సల్వాజి ఈరన్న తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.


# ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి,మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డిపై ఫైర్

**మీసాలు గడ్డాలు గురించి కాదు, అభివృద్ధిలో దమ్ము చూపించండి....నాలుగు సార్లు ఎమ్మెల్యే గెలిచిన చెన్నకేశవరెడ్డి కి కూడా మీసాలు లేవు**

**168 టీసీలకు ఎన్నికలు జరిగితే.. పార్లపల్లి గ్రామానికి ఎందుకు వెళ్లారు...కడిమెట్ల గ్రామానికి తాగడానికి నీళ్లు ఇచ్చేది మీసాలు లేని ఎమ్మెల్యే జయనాగేశ్వర రెడ్డినే**

**మాజీ ఎమ్మెల్యే చిల్లర రాజకీయాలు చేయడం బాధాకరం...పోలీసుల అధికారులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం సరికాదు**

**ఎమ్మిగనూరు టౌన్ డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మీసాలు, గడ్డాలు గురించి మాట్లాడడం కాదు.. అభివృద్ధి చేసి దమ్ము చూపించాలి.. మీసాలు లేని ఎమ్మెల్యే అని వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి స్పందించారు. సోమవారం స్థానిక సోమప్ప సర్కిల్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఐదుసార్లు గెలిచిన నా తండ్రి మాజీ మంత్రి బీవీ మోహన్ కి కూడా మీసాలు లేవు.. తాను రెండుసార్లు గెలిచిన జయనాగేశ్వర్ రెడ్డి కి కూడా మీసాలు లేవు.. నాలుగు సార్లు గెలిచిన వైసీపీ మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి కి కూడా మీసాలు లేవన్నారు. మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి ఉనికిని కాపాడుకునేందుకు కాల్వ సమస్య తెచ్చిపెట్టి డ్రామాలు మొదలు పెట్టారన్నారు. ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన సిఐని మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం మంచి పద్ధతి కాదని, ముందు ఎమ్మెల్యే మాట్లాడిన వీడియో రికార్డ్ చేయకుండా దౌర్జన్యం చేసినట్లు చెప్పడం సరికాదన్నారు. నా తండ్రి బీవీ మోహన్ రెడ్డి పేదలకు ఇచ్చిన శివన్న నగర్ పట్టాల విషయంలో కోర్టు నుంచి ఆర్డర్ తీసుకొస్తే అప్పుడు ఇదే మాజీ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి పోలీసులు అడ్డం పెట్టుకుని ధ్వంసం చేయించినప్పుడు అప్పుడు పోలీసులు మంచివారు. ఇప్పుడు మీకు చెడ్డగా కనబడుతున్నారా అంటూ ప్రశ్నించారు. నియోజకవర్గంలో 168 టిసి ఎన్నికలు జరుగుతుంటే కేవలం పార్లపల్లి గ్రామానికి వెళ్లి అడ్డం పడ్డారన్నారు. మీ సొంత లబ్ధి కోసమే తాపత్రం పడుతున్నారని, రైతులు ప్రజల కోసం కాదని తెలిసిపోయిందన్నారు. గత ఐదు సంవత్సరాల నుండి



వెయ్యని రోడ్లను రోడ్లు వేసి చూపిస్తున్నది మీసాలు లేని ఎమ్మెల్యేనని, గురు రాఘవేంద్ర ప్రాజెక్టులలో దొంగలు మోటర్లు అమ్ముకుంటే కోటి రూపాయలు నిధులు మంజూరు చేయించింది మీసాలు లేని ఎమ్మెల్యేలని, 24 గంటల పాటు పట్టణానికి తాగునీరు అందించే ప్రాజెక్టును 146 కోట్లు మంజూరు చేయించింది మీసాలు లేని ఎమ్మెల్యేలను, ఎమ్మిగనూరు - కోడుమూరుకు రోడ్డుకు నిధులు తీసుకొచ్చింది కూడా మీసాలు లేని ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి అని స్పష్టం చేశారు. అభివృద్ధిలో పోటీపడాలి తప్ప మీసం లేని వారిని ఎమ్మెల్యే గెలిపించింది ఎమ్మిగనూరు ప్రజలు అన్నారు. గత 42 సంవత్సరాల నుండి నేటి వరకు మీ సొంత పొలాలకు మీరే అధ్యక్షులుగా ఉన్నారన్నారు. మాజీ సీఎం జగన్ ఈ ఎన్నికలు బహిష్కరణ అని చెబుతారు, ఇక్కడ మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి పోరాటం చేస్తున్నారు, ఇంతకు మాజీ ఎమ్మెల్యే వైసీపీలో ఉన్నారా లేక ఇండిపెండెంట్ గా




ఉన్నారా అంటూ ప్రశ్నించారు. ఇంచార్జి బుట్టా రేణుక కూడా ఈ ఎన్నికలు బహిష్కరిస్తున్నట్లు తెలుపుతున్నారని. మాజీ ఎమ్మెల్యే కేశవరెడ్డి మీ ప్రభుత్వంలో ఆర్డీఎస్ ప్రాజెక్టు నాశనం అవుతుంటే అప్పుడు బంద్ చేయలేదు.. టెక్స్ టైల్ పార్కు తీసుకురావడానికి ధర్నాలు బంద్ లు చేయలేదు కేవలం మీ లబ్ధి కోసం బంద్ అన్ని డ్రాములు తీసుకొచ్చారన్నారు. కక్ష సాధింపులకు బీవీ కుటుంబం ఏనాడూ ప్రోత్సహించలేదని, అభివృద్ధిని చేసి చూపించామన్నారు. వైసీపీ నేతలు, నాయకులు చేసిన అవినీతి చిట్టా త్వరలోనే బయట పెడతామని స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో కేవలం ఎర్రకోట కుటుంబ సభ్యులు మాత్రమే పదవులు అనుభవించారని, బీవీ కుటుంబం అన్ని వర్గాలకు పదవులు ఇచ్చి రాజకీయంగా ముందుకు తీసుకెళ్లామని తెలిపారు.

సూర్య
మంగళవారం 17 డిసెంబర్, 2024

## రెవెన్యూ సదస్సులలో రైతులుదీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవాలి:ఎంపీపీ

**గోపాలపురం డిసెంబర్ 16 సూర్యన్యూస్ :** దీర్ఘకాలికంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి గ్రామస్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు ఉండవల్లి. సత్యనారాయణ తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్తు కార్యాల ఆవరణలో గల సచివాలయం -1 వద్ద రెవెన్యూ సదస్సు నిర్వహించారు. తహసిల్దార్ కే. అజయ్ బాబు అధ్యక్షతన నిర్వహించిన ఈ సదస్సులో ఎంపీపీ సత్యనారాయణ పాల్గొని మాట్లాడుతూ దీర్ఘకాలంగా ఉన్న భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసిందని, సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామస్థాయిలో నాలుగు ఫిర్యాదులు రాగా వాటిలో మూడు ఫిర్యాదులను పరిష్కారించినట్లు తహసిల్దార్ వివరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షుడు రొంగల సత్యనారాయణ, నీటి సంఘం అధ్యక్షులు, కుందుల నారాయణ రావు, ఉండవల్లి దుర్గాప్రసాద్, బురెడ్డి వాసు, జేష్ట శ్రీధర్, వీఆర్వోలు లక్ష్మి, శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.



## రాయలసీమ లో ప్రాజెక్టులు పూర్తి చేయాలి

**రాజకీయ పార్టీల డిమాండ్**

**హిందూపురం డిసెంబర్ 16సూర్య న్యూస్** రాయలసీమ నెల్లూరు ప్రకాశం వెనుకబడిన ప్రాంతాల జిల్లాల్లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేసి బ్యాక్ వాటర్ ని పూర్తిగా చెరువులు నింపే విధంగా చర్యలు తీసుకోవాలనీరాజకీయ పార్టీల ఐక్యవేదిక డిమాండ్ చేశారు. సోమవారం హిందూపురం తాసిల్దారు వెంకటేశ్వర్లకి వినతి పత్రం రాజకీయ పార్టీల ఐక్యవేదిక నాయకులు ఇవ్వడం జరిగింది ,కాంగ్రెస్ పార్టీ శ్యామ్ కిరణ్ ,ఆర్ఎస్పి పార్టీ ఏ శ్రీనివాసులు, కేశవ ,ఎం ఐయం పార్టీ మున్నా ,ఏపీ ఆర్ ఎస్ పార్టీ నౌషాద్, బి ఎస్ పి పార్టీ హరి, అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు ,స్వాతంత్రం వచ్చే 77 సంవత్సరాలు అయినప్పటికీ రాయలసీమ నెల్లూరు ప్రకాశం ప్రాంతాల వెనుకబడిన ప్రాంతాలుగా ఉన్నాయి వీటి అభివృద్ధి కోసం అధికారంలోకి వచ్చిన ఏ నాయకుడికి పట్టడం లేదు, ఈ కారుణంగా వ్యవసాయ రంగం మీద ఆధారపడిన రైతులు కూలీలు నిరుద్యోగ యువతీయువకులు ఆకలి కేకలతో పరాయి రాష్ట్రాలకు విదేశాలకు నిరంతర వలసలు కూలీలుగా వెళ్లడం జరుగుతుంది. మన రాష్ట్రంలోఅనేక ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్న రాయలసీమ ప్రాంతం మాత్రం పాలకుల పుణ్యమని అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నది గల్ఫ్ దేశాలు కూడా నిత్య కృత్యంగా వలసలు మారిన పరిస్థితి మనందరం చూస్తున్నాం ,ఈ ప్రాంతాలకు సాగు త్రాగునీరు ఇచ్చి తీర్చగలిగితే వ్యవసాయాన్ని అభివృద్ధి చేస్తే ప్రజల వలసలు అరకట్టి వారి జీవన ఉపాధి పెంచవచ్చు అలా జరగాలంటే రాష్ట్రంలోనే అత్యంత ప్రాధాన్యత కలిగినహంద్రి-నీవా, గాలేరు - నగరిబీ వెలగొండబీ శ్రీశైలం కుడి కాలువ, సోమశిల హై లెవెల్ ఎత్తిపోతల పథకం 41 యొక్క సంవత్సరాల క్రితం కీర్తిశేషులు అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు ప్రారంభించిన తెలుగుగంగ లాంటి ప్రాజెక్టులు పూర్తి చేస్తే రాయలసీమ ప్రాంతం ఎప్పుడోబాగుపడుండేది ముఖ్యమంత్రిగా మనం ఎన్ని సంవత్సరాలు ఉన్నావనేది కాదు ఉన్న సమయంలో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల అభివృద్ధి గురించి ఏమి చేశామనేది ఇక్కడ ప్రధానం ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చెబుతూ ఈ సంవత్సరంలో 815 టీఎంసీలు నీళ్లు కృష్ణా నది నుండి సముద్రపు పాలు అయ్యాయని తెలిపారు వాటిని రాయలసీమ ప్రాంతాలకు కాలువ ద్వారా చెరువుల నింపి ఉంటే ఈ ప్రాంతంలో త్రాగునీరు సాగునీరు పుష్కలంగా ఉండేవి రాష్ట్రంలో రెండు మాత్రమే ఎన్డీఏ ప్రభుత్వం చెబుతోంది ఒకటే అమరావతి ,పోలవరం ఈ రెండు తప్ప ప్రధానమైన రాయలసీమ వెడకన వెనకబడిన ప్రాంతాల ప్రాజెక్టుల గురించి ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం దురదృష్టకరం ఆ ప్రాంతాల గురించి మాట్లాడడం కాదు వాటితో పాటు రాయలసీమ ప్రాంత ప్రాజెక్టు అభివృద్ధి గురించి కూడా ఆలోచించాలి కదా ఇప్పటికైనా అన్ని పార్టీల వారు కలిసి ప్రాంతంలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అదేవిధంగా హిందూపూర్ ప్రాంతానికి ఉపయోగపడే ఒక రిజర్వుడుసోమందేపల్లి మండలం పందిపర్తి వద్ద నిర్మించాలని రాజకీయ పార్టీ ల నాయకులు డిమాండ్ చేశారు.



### సిద్ధవటం పునీత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా
## అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి డిసెంబర్ 16 సూర్య న్యూస్** మండలం లోని కమలపాడు రోడ్డు,లో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో సిద్ధవటం పార్థసారథి రెడ్డి, భార్య లక్ష్మీదేవి వారి కుమారుడు పునీత్ రెడ్డి 11వ పుట్టినరోజు శుభ సందర్భంగా ఆశ్రమంలోని వారికి అందరికీ భోజనాలు ఏర్పాటు చేసి కుటుంబ సభ్యులతో కలిసి ఆశ్రమంలోని వారికి అన్నదానం చేశారు.రామచంద్రారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రంగస్వామి, ఆదిలక్ష్మి, భాగ్యలక్ష్మి, హేమలత, శివారెడ్డి, అలబకాస్, కుటుంబసభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు. ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా ఆ బిడ్డకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.



## మిరప పంటకు కొత్తగా ఆశిస్తున్న నల్లతామర పురుగు

**- యాజమాన్య పద్ధతుల పోస్టర్లు విడుదల**

**అనంతపురం డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప పంటకు కొత్తగా ఆశిస్తున్న నల్ల తామర పురుగు - యాజమాన్య పద్ధతుల పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో వాణిజ్యపరంగా సాగు చేస్తున్న పంటలలో మిరప పంట ముఖ్యమైనదన్నారు. రైతులకు మిరప పంటకు కొత్తగా ఆశిస్తున్న నల్ల తామర పురుగు - యాజమాన్య పద్ధతుల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ బి.వినూత్న, డిఆర్ఓ ఎ. మలోల, డిప్యూటీ కలెక్టర్లు తిప్పేనాయక్, ఆనంద్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, హార్టికల్చర్ డిడి నరసింహారావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# ఆరుద్రోత్సవం సందర్భంగా.. శ్రీశైలంలో స్వర్ణరథోత్సవం

### ఆలయ మాడవీధులలో స్వర్ణరథంపై విహరిస్తున్న శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులు

### రథోత్సవంలో పలు కళారూపాల ప్రదర్శనలు...అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు

**శ్రీశైలం(దేవస్థానం) డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని సోమవారం శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా సోమవారం వేకువజామున శ్రీస్వామివారికి మహా న్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేష పూజలు నిర్వహించబడ్డాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా అర్చకస్వా ములు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది.ఆలయమహాద్వారం ముందు భాగం నుంచి ఆలయ నాలుగు మాడవీధులగుండా ఈ రథో త్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్ష ణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రథోత్సవంలో నామసం కీర్తన (భజన), గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చే యడం జరిగింది.ఈనాటి స్వర్ణరథోత్సవంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమీష నర్ ఈ.చంద్రశేఖరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఎం.నరసింహా రెడ్డి, ప్రజాసంబంధాల అధికారి టి. శ్రీనివాసరావు, అర్చకస్వా ములు, వేదపండితులు, పలువిభాగాల అధికారులు, పర్యవేక్ష కులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గొన్నారు. అదేవి ధంగా నాలుగు మాడవీధులలో కూడా భక్తులు రథోత్సవాన్ని తిలకించారు.







## వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస శోభ

**జగ్గయ్యపేట డిసెంబర్16 సూర్యన్యూస్** ధనుర్మాస ప్రారంభ సందర్భంగా సోమవారం పట్టణంలోని వైష్ణవ ఆలయాల్లో ధనుర్మాస ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.రంగనాయక స్వామి వారి దేవస్థానంలో శ్రీ స్వామివారి శ్రీ గోదా అమ్మ వారికి విశేష అలంకరణలు చేశారు.చిల్లకల్లు రోడ్డులో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి వారి దేవస్థానంలో ధనుర్మాసం తొలిరోజున స్వామివారు శ్రీ ఆండాళ్ అమ్మవారు ప్రత్యేక అలకరణలతోదర్శనమిచ్చారు.భగవద్రామానుజ గోష్ఠి వారి ఆధ్వర్యంలో ధనుర్మాసం సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం లో స్వామి వారికి విశేష పూజలు జరిపారు.జగ్గయ్యపేట పట్టణంలోని అలాసపురి వారి వీధిలో వేంచేసియున్న శ్రీ వేణు గోపాల కృష్ణ మందిరం ధనుర్మాసం ప్రారంభం సందర్భంగా నూతన శోభను సంతరించుకుంది



## మచిలీపట్నం లో పేర్ని నాని ప్రత్యక్షం..!

**మచిలీపట్నం డిసెంబర్ 16సూర్య న్యూస్ :** రేషన్ బియ్యం మాయం కేసులో గత వారం రోజులుగా మాజీ మంత్రి పేర్ని నాని కుటుంబం అజ్ఞాతంలోకి వెళ్లిందన్న వార్తలు వస్తున్న నేపథ్యంలో పేర్ని నాని సోమవారం ప్రత్యక్షమయ్యారు. మచిలీపట్నంలోని తన నివాసంలో ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన ఫోటోలను ఆ పార్టీ నేతలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. కాగా ఈ కేసులో పేర్ని సతీమణి జయసుధ వేసిన బెయిల్ పిటీషన్ ను కోర్టు ఈ నెల 19కి వాయిదా వేసింది.



## ఏపీ వ్యాప్తంగా ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు

**మోపిదేవి లో మూతపడిన ఫెర్టిలైజర్ దుకాణాలు**

**కృష్ణా/ మోపిదేవి బ్యూరో డిసెంబర్ 16సూర్య న్యూస్ :** ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా 40 విజిలెన్స్ అధికారుల బృందాలు ఎరువుల దుకాణాలు, గిడ్డంగులపై ఒకేసారి ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తుండటంతో మోపిదేవి మండలంలో దుకాణాలు మూతపడ్డాయి. మూడు రోజులుగా కృష్ణా జిల్లాలో విస్తృతంగా విజిలెన్స్ బృందాలు తనిఖీలు చేస్తూ ఉండగా తూనికలలో తేడాలు ఉన్నట్లు అధికంగా గుర్తించారు. మోపిదేవిలో దుకాణాలు మూడురోజులుగా తాళాలు వేసి ఉండటం చూసి... మందుల అవసరాల నిమిత్తం వచ్చిన రైతులు వెనుతిరిగి వెళుతున్నారు. ఇంకా ఎన్ని రోజులు ఈ సోదాలు జరుగుతాయో ? దుకాణాలు ఎప్పటికీ తెరుచుకుంటాయో..?



### విలేకర్ల సంక్షేమం కోసం తపించిన...
## అభ్యుదయ వాది మల్లికార్జున

**సత్యసాయి జిల్లా ఏపీ యూ డబ్ల్యూ జె అధ్యక్షులు పుల్లయ్య**

**హిందూపురం డిసెంబర్ 16 సూర్య న్యూస్ న్యూస్ :** స్థానిక ప్రెస్ క్లబ్ లొ ఇటీవల మరణించిన పాత్రికేయ కుటుంబసభ్యులు మల్లికార్జున చారి సంతాపసభ కు జర్నలిస్టులు తరలి వచ్చి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ నిబద్ధతతొ ఎక్కడ అవనీతికి పాల్పడుకుండా పేదరికంలో ఉన్న విలేకర్ల గురించి తపించే మంచి మనిషి మల్లికార్జున అని పేర్కొన్నారు. హిందూపురం ప్రెస్ క్లబ్ తరపున 20వేలు ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తామని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజినేయులు ప్రకటించారు. సత్యసాయి జిల్లా ప్రెస్ క్లబ్ తరుపున 20వేలు జిల్లా అధ్యక్షులు పుల్లయ్య ప్రకటించారు.నిరంతరం ఆయన జర్నలిస్టుల స్థల ల కోసం అందరితో మాట్లాడే వాడని తెలిపారు.ఇలాంటి సందర్భాలలో విలేకర్లు ఒకరికోసం ఒకరు సహాయపడాలన్నారు. అందుకు ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలన్నారు.ఘంటసాల అభిమాని గా మంచి గాయకుడిగా పేరుతెచుకొన్నరని ఆయన లేని లోటు విచారకరం అంటూ అడ్వకేట్ సుదర్శన్ 5వేలు ఉద్ద%శీ%డం చంద్రశేఖర్ 2వేలు ఆర్థిక సహాయ ఆయన కుటుంబానికి అందించారు. మనిషికి ఏది శాశ్వతం కాదని కష్టాలు వచ్చిన గుండె నిబ్బరం చేసుకొన్నా వ్యక్తి మల్లికార్జున అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాత్రికేయులు ఆయనతో ఉన్నా అనుభవాలు వివరించారు.మల్లికార్జున ఆత్మకు శాంతి చేకూరాలని 2నిముషాలు మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు.



## పైడమ్మ ఆలయానికి పోటెత్తిన భక్తులు

**పెద్ద ఎత్తున తరలి వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు**

**పెడన డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** పెడన గ్రామ దేవత పైడమ్మ తల్లి జాతర మహోత్సవాన్ని పరిష్కరించుకుని భక్తులు పోటెత్తారు ఉదయం నుండి భక్తులు జిల్లాలోని నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి తిక్కిశెట్టి వీర వెంకట మోహన్ రావు పైడమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున రానుండడంతో భక్తులు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లను చేయడంతో భక్తులు నేరుగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు భక్తులు చీర సా రే చలివిడి పానకాలను అమ్మవారికి సమర్పించి భక్తులు మొక్కుబడులను తీర్చుకున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ పాలకమండలి సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.





# గార్మెంట్స్ కార్మికుల మెరుపు ఆందోళన

**గోరంట్ల నిషా డిజైన్స్ గార్మెంట్స్ ఎదుట ధర్నా ..వేతనాలు పెంచి వేధింపులు ఆపాలంటూ నిరసన**

**గోరంట్ల డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మండల పరిధిలో గల గుంతపల్లి వద్ద ఉన్న నిషా డిజైన్స్ గార్మెంట్స్ కార్మికులు మెరుపు ఆందోళనకు దిగారు సమస్యలు పరిష్కరించి వేతనా లు పెంచాలని, గార్మెంట్స్ అధికారులు సిబ్బందిపై వేధం పులను ఆపాలని డిమాండ్ చేస్తూ గార్మెంట్స్ పరిశ్రమ ముందు మహిళా కార్మికులు పెద్దఎత్తున బైఠాయించి సోమ వారం ఉదయం ఆందోళన చేపట్టారు. గుంతపల్లి వద్ద ఉన్న టెక్సపోర్ట్ ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్, నిషా డిజైన్స్, గార్మెంట్స్లో దాదాపు 1400 మందికిపైగా మహిళలు పనిచేస్తున్నారు. అతి తక్కువ వేతనాలు ఇచ్చి తమతో వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారని గత కొన్ని రోజులుగా మహిళా కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై యాజమాన్యం స్పందించకపోవడంతో వారు ఆందోళనకు దిగారు. ఒక్కసారిగా కార్మికులు ఆందోళనకు దిగడంతో పరిశ్రమ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది మహిళా కార్మికులు ఎవరూ. బయటకు వెళ్లకుండా యాజమాన్యం ప్రధానగేటుకు తాళాలు వేయించింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐలు, బాబులు అక్కడికి చేరుకుని ఆందోళన చేస్తున్న వారితో మాట్లాడే ప్రయత్నం చేశారు. హెచ్ఆర్ విజయ్ ని పిలిపించి కార్మికుల సమక్షంలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా మహిళా కార్మికులు మాట్లాడుతూ గార్మెంట్స్ యాజమాన్యం కొన్ని నెలలుగా తమ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వేతనాలు సక్రమంగా ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా పనులు చేయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాలు తక్కువ ఇస్తూ పనిఒత్తిడికి గురి చేస్తున్నారన్నారు. దీని పైన ఎవరైనా ప్రశ్నిస్తే వారిని వేధింపులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యం ఏర్పాటు చేసిన బస్సుల్లో ప్రయాణానికి కూడా తమ వద్ద డబ్బులు తీసుకుంటున్నారని చెప్పారు. యాజమాన్యం వచ్చి సమస్యలు పరిష్కరించేంత వరకు ఆందోళన కొనసాగిస్తామని మహిళలు స్పష్టం చేశారు. ఇలా మద్యాహ్నం వరకు మండుటెండలో పరిశ్రమ ఎదుకట బైటాయించారు. విషయం తెలుసుకున్న గోరంట్ల పట్టణ సిఐ బోయశేఖర్ అక్కడ చేరుకుని మహిళా కార్మికులతో మాట్లాడారు కార్మికులు తెలిపిన అన్ని సమస్యలనూ గార్మెంట్స్ అధికారులతో చర్చించారు ఈ సందర్భంగా గార్మెంట్స్ అధికారులు మహిళా కార్మికులతో మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వేధింపులను నియంత్రిస్తామని, వేతనాలు పెంచేందుకు కూడా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గార్మెంట్స్ అధికారులు ఈ హామీ ఇవ్వడంతో కార్మికులు ఆందోళన విరమించారు.





### సమస్యల పరిష్కారానికి

# రెవెన్యూ సదస్సులు

**గుంతకల్లు డిసెంబర్ 16 సూర్యన్యూస్ :** రెవిన్యూ సంబధిత సమస్యలతో పాటు అర్హులైన లబ్దిదారులు అందరికీ సంక్షేమ పథకాలను అందజేసేందుకు ఈ రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు గుంతకల్లు తహసిల్దార్ ఎస్.రమాదేవి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో భాగంగా గుంతకల్లు గ్రామము నకు సంబంధించి భూ సమస్యలపై పరిష్కారంకొరకు రెవెన్యూ సదస్సు కార్యక్రమం నేడు పాత గుంతకల్లు లోనీ అంకాలమ్మ గుడి వద్ద జరుగును. ఈ కార్యక్రమానికి తహసీల్దార్, స్పెషల్ ఆఫీసర్ ,దేవాదాయశాఖ వారు, సబ్ రిజిస్ట్రారు వారు మరియు మున్సిపాలిటీ వారు హాజరవుతారు. కావున గ్రామ రైతులు, గ్రామప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలనీ కోరారు.

## కేవీకే లో విద్యార్థులకు వెటర్నరీ స్కిల్ ట్రైనింగ్



**జగ్గయ్యపేట డిసెంబర్16 సూర్యన్యూస్** లైఫ్ స్కిల్స్ వెటర్నరీ ఒకేషనల్ కోర్స్ విద్యార్థులకు 45 రోజుల పాటు డాక్టర్ కేఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రంలో స్కిల్ ట్రైనింగ్ ఇస్తున్నారు.సోమవారం మొదటి రోజున ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే అచ్యుత రాజు వెటర్నరీ కోర్సు వల్ల వచ్చే ఉద్యోగ అవకాశాలు,ప్రిన్సిపల్ లైఫ్ స్కిల్స్ కాలేజ్ కెవికె తంగేళ్ల వెంకటేశ్వరరాజు ఉపయోగాలు వివరించారు.జస్వంత్ రెడ్డి పశు వైద్య విభాగం వారు గేదెలో వచ్చే వ్యాధుల గురించి వివరించారు.

### ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ప్రభుత్వం

# ఎంతో ప్రాధాన్యత ఇస్తుంది

**మచిలీపట్నం డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కార వేదికకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యతనిస్తున్నదని, జిల్లా, డివిజన్, మండల, మున్సిపాలిటీ స్థాయిల్లో మరింత



యాక్టివ్ గా పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కే చంద్రశేఖర రావు అధికారులకు సూచించారు. కలెక్టరేట్లో సోమవారం డిఆర్వో మీకోసం నిర్వహించి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఈనెల 11, 12 తేదీల్లో ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల సమావేశం నిర్వహించి, ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించి మెరుగైన ప్రభుత్వ సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రవేశ పెట్టడం జరిగిందని, ఈ వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి ప్రజల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు ప్రభుత్వం సూచించిందన్నారు. ప్రభుత్వ ఆకాంక్షల మేరకు వివిధ శాఖలకు చెందిన అన్ని స్థాయిల్లో అధికారులు సానుకూల దృక్పథంతో వారికి అందిన గ్రీవెన్స్ క్షుణ్ణంగా చదివి, సమస్య తెలుసుకొని, మనస్ఫూర్తిగా వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ప్రతి సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయాల్లో నిర్వహించు మీకోసం కు వివిధ శాఖల మండల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మండల, డివిజన్, మున్సిపాలిటీ స్థాయిలలో గ్రీవెన్స్ జిల్లా స్థాయికి వస్తున్నాయని, వాటి పరిష్కారానికి మరలా ఆయాస్థాయి అధికారులకు పంపడం జరుగుతున్నదని, క్రింది స్థాయిల్లోనే పరిష్కరిస్తే ఇక్కడ వరకు అర్జీదారులు రావలసిన అవసరం లేదని, కావున ఇకపై క్రింది స్థాయి లో పరిష్కరించవలసిన సమస్యలు ఇక్కడి వరకు రాకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ శాఖల్లో కోర్టు కేసులు మానిటర్ చేయడానికి కలెక్టరేట్లో లీగల్ సెల్ ఏర్పాటు చేయనున్నట్లు డిఆర్ఓ తెలిపారు. మీకోసం లో అర్జీలు గుడివాడకు చెందిన సంబంగి శివరంజని తన కూతురు భవ్య శ్రీ ( 19 సంవత్సరాలు,) వికలాంగుల పింఛను నెలకు 6 వేలు ఇస్తున్నారు, కానీ తన కూతురు మంచానికే పరిమితమైందని, 15 వేల పింఛన్ ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు.ఘంటసాల మండలం తెలుగురావు పాలెం రైతు సేవా కేంద్రం పరిధిలో ఈక్రాప్ అయినట్లు తన ఫోన్కు మెసేజ్ వచ్చింది, ధాన్యం కొనుగోలు కేంద్రానికి వెళితే ఈ క్రాప్ కాలేదని, తన పేరు లేదని అంటున్నారని, ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కరించాలని కోరుతూ అచ్చంపాలెం గ్రామానికి చెందిన గాజుల లీన సాయి ప్రియ మీకోసం లో అర్జీ సమర్పించారు.2015లో కప్పలదొడ్డి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న ఇద్దరు చేనేత కార్మికులకు ఇంత వరకు ఎక్స్గ్రేషియా అందలేదని, వెంటనే ఎక్స్గ్రేషియా ఇప్పించాలని కోరుతూ పేరిశెట్టి విగ్నేశ్వర రావు తదితరులు మీకోసం లో అర్జీ సమర్పించారు.కె ఆర్ ఆర్ సి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, బందరు ఆర్డీవో కే స్వాతి డిఆర్ఓ తో పాటు మీకోసం లో ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పంచాయతీరాజ్ ఎస్ఈ రమణారావు, ఐసిడిఎస్ పిడి ఎస్ సువర్ణ, డి సి హెచ్ ఎస్ డాక్టర్ ఎం జయకుమార్, సర్వే ఏడి జోషీల తదితరులు పాల్గొన్నారు.

### జిల్లాలో మంగళవారం 27 గ్రామాలలో

# రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**కర్నూలు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** జిల్లా లో మంగళవారం 27 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. ఆదోని రెవెన్యూ డివిజన్ లోని గోనెగండ్ల మండలం లోని అల్వాల్ గ్రామం, నందవరం మండలం లోనిధర్మాపురం గ్రామం, ఎమ్మిగనూరు మండలంలోని దివ్విబెట్ట గ్రామం, కోసిగి మండలంలోని భీంపల్లి గ్రామం, మంత్రాలయం మండలంలోని మాలపల్లి గ్రామం, పెద్దకడబూరు మండలంలోని చిన్న కడుబూరు గ్రామం, ఆదోని మండలంలోని పెసల బండ గ్రామం,సుల్తానాపురం గ్రామం, హొళగుంద మండలంలోని పాండవగల్లు గ్రామం,కౌతాళం మండలంలోని ఉప్పరహల్ల గ్రామం. కుంతలహాలు గ్రామం,కర్నూలు రెవెన్యూ డివిజన్లోని ఓర్వకల్లు మండలంలోని ఉప్పలపాడు గ్రామం, కల్లూరు మండలం లోని ధూపాడు గ్రామం, వెల్దుర్తి మండలం లోని కల్లూరు గ్రామం, వెల్దుర్తి మండలంలోని పుల్లగుమ్మి గ్రామం,కోడుమూరు మండలంలోని ముడుమలకుర్తి గ్రామం, కర్నూలు రూరల్ లోని పి రుద్రవరం గ్రామం, గూడూరు మండలంలోని పొన్నకల్లు గ్రామం, సి బెళగల్ మండలంలోని పలుకు దొడ్డి గ్రామం, పత్తికొండ రెవెన్యూ డివిజన్లోని పత్తికొండ మండలం నలకదొడ్డి గ్రామం, క్రిష్ణగిరి మండలం లోని కటారికొండ గ్రామం, మదికేర మండలంలోని మద్దికేర వెస్ట్ గ్రామం, ఆలూరు మండలంలోని కురుకుంద గ్రామం, చిప్పగిరి మండలంలోని గుమ్మనూరు గ్రామము, ఆస్పరి మండలంలోని జోహారాపురము గ్రామం, హాళహర్వి మండలంలోని చింతకుంట గ్రామము, సిరుగాపురము గ్రామం,దేవనకొండ మండలంలోని నల్లచెలిమల గ్రామము లో మొత్తము 27 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నారు.


### ఎస్‌డిఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క దశమ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొన్న

# మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, హాస్యనటుడు పద్మశ్రీ బ్రహ్మానందం









**నంద్యాల టౌన్ డిసెంబర్ 16 సూర్య న్యూస్** పట్టణ శివారులో ఉన్న ఎస్ డి ఆర్ వరల్డ్ స్కూల్, ఆకాంక్ష జూనియర్ కాలేజ్ యొక్క దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనముగా కన్నుల విందుగా విజయవంతముగా జరిగాయి ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మరియు చలనచిత్ర పరిశ్రమ ప్రముఖ హాస్య నటుడు విద్యావేత్త పద్మశ్రీ బ్రహ్మానందం పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థులు తమకు ఇష్టమైన కోర్సును ఎన్నుకొని అందులో ప్రతిభ కనబరచాలని అన్నారు. అలాగే ఈ కార్యక్రమములో 800 మంది విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని. పదివేల మందికి పైగా తల్లిదండ్రులు పాల్గొనడం జరిగిందని . ఇంతటి అద్భుతమైన కార్యక్రమమునకు వచ్చినందుకు సంతోషాన్ని ప్రకటిస్తూ ఇంతటి చక్కని కార్యక్రమాన్ని మొదటి నుండి పర్యవేక్షించిన సంస్థ అధినేత శనివారపు కొండారెడ్డి గారికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పద్మశ్రీ బ్రహ్మానందం గారు విద్యార్థులను మరియు తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యను విద్యార్థి ఇష్టంగా చదవాలి కానీ కష్టంగా చదవకూడదు, తల్లిదండ్రులు ఎవరూ కూడా తమ పిల్లల మీద మానసికమైన ఒత్తిడి కి గురి చేయవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్విఆర్ ఇంజనీరింగ్ కాలేజ్ చైర్మన్ వెంకటరామిరెడ్డి , మైన్స్ ఓనర్ దస్తగిరి రెడ్డి , జమ్మల మడుగు టిడిపి ఇన్చార్జ్ భూపేష్ రెడ్డి , గుండం శేషి రెడ్డి , పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ఎస్ విజయ్ శేఖర్ పాల్గొనడం జరిగింది.

## లక్ష్మి నరసింహ దేవాలయం నిర్మాణానికి విరాళం



**హిందూపురం డిసెంబర్ 16సూర్య న్యూస్** స్థానిక పట్టణం గాంధీ సర్కిల్లో నిర్మిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయ నిర్మాణానికి ప్రముఖ వ్యాపారవేత్త పరిగి సత్యనారాయణ రూ. 2 లక్షల 1,116 లు సోమవారం విరాళంగా కమిటి సభ్యులకు అందించారు. ఫౌండర్ కమిటీ శాశ్వత సభ్యత్వంగా నమోదు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ మాజీ చైర్మెన్ జె.ఇ.వేంకటస్వామి, కౌన్సిలర్ రఘు, ఆకుల సూర్య నారాయణ, సత్యనారాయణ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### నీలూరు లక్ష్మయ్య ను ఘనంగా సన్మానించిన

## సిపిఐ సీనియర్ నాయకులు కాలనీ వాసులు

**యాడికి డిసెంబర్ 16 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని వెంగమనాయుడు కాలనీలో పంచముఖ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య



అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. పంచముఖాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు సోమవారం మండల సీపిఐ సీనియర్ నాయకుడు నీలూరు లక్ష్మయ్య పంచముఖ ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. గుడి నిర్మించుకోవడానికి సీపీఐ పార్టీ తరుపున స్థలం కేటాయించినందుకు నీలూరు లక్ష్మయ్య ను కాలనీ వాసులు కండువా కప్పి ఘనంగా సన్మానించినారు.ఈ కార్యక్రమంలో యాడికి సిపిఐ పట్టణ కార్యదర్శి( వేములపాడు నిట్టూరు చిన్నకుళ్ళాయిరెడ్డి,) యల్లపు వెంకటస్వామి , పామిశెట్టి రాజు, ఆలయ అర్చకుడు మహేష్ ఆచారి ,ఉక్కిసల లక్ష్మినారాయణ, బసిరెడ్డి సూర్య నారాయణ రెడ్డి ,గాలి లింగేశ్వరెడ్డి ఆలయకమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నందిగామ ఏసీపీ తిలక్ కు సన్మానం



**జగ్గయ్యపేట డిసెంబర్16 సూర్యన్యూస్ :** జగ్గయ్యపేట పట్టణానికి చెందిన ఏపీ.ఎంపీఏ మెంబర్ జగ్గయ్యపేట నియోజకవర్గం జర్నలిస్ట్ తురక. రాంబాబు, పవర్ టూ సేవ్. హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ ,రిపబ్లికన్ సేన రాష్ట్ర అధ్యక్షులు కొలుకులపల్లి . రాయప్ప, ప్రైవేట్ టీచర్స్ , లెక్చరర్స్ ఫెడరేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు కలిస సోమవారం నందిగామలో ఏసీపి తిలక్ ను సన్మానించారు.అనంతరం ఆయన ప్రజలకు చేస్తున్న నిస్వార్థ సేవలను కొనియాడారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని కొన్ని సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు.

### మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో

# ఉచిత మెగా హెల్త్ క్యాంప్

**తాళ్ళపూడి డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 28వ తేదీన స్థానిక సొలస దమయంతి సత్యనారాయణ కళ్యాణ మండపంలో “ఉచిత మెగా హెల్త్ క్యాంప్” ఏర్పాటు చేయడమైనది సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిను మానవత గౌరవ చైర్మన్ సింహాద్రి జనార్ధన్ రావు, మానవత గౌరవ డైరెక్టర్ గోకవరపు బాబులు చేతుల మీదుగా మానవత టీమ్ సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు. %+టూ% హాస్పిటల్, రాజానగరం వారి సౌజన్యంతో 30 మంది ప్రముఖ వైద్యులచే ఉచితముగా టెస్టులు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితముగా మందుల పంపిణీ చేపడుతున్నామని అన్నారు ఈ అవకాశాన్ని తాళ్ళపూడి పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు సింహాద్రి జనార్ధన్, గోకవరపు బాబులు మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, స్త్రీలకు గర్భాశయ, రొమ్ము పరీక్ష, స్త్రీ, పురుషులకు ఉదర పరీక్షలు, ఊపిరితిత్తుల ఎక్స్ రే, గుండె పరీక్షలు, చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, కంటి, నరాలు, ఎముకలు, కీళ్లు, దంత పరీక్షలను ఉచితముగా నిర్వహిస్తున్నారని, ఇంతటి పెద్ద వైద్య శిబిరం నిర్వహించడం ఇదే మొదటిసారి అని అన్నారు ఈ కార్యక్రమంలో అంకెం సురేష్, సింహాద్రి జనార్ధన్, గోకవరపు బాబులు, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, మాదవరపు రామచంద్రం, తుంపూడి నాగభూషణగుప్తా, గంధం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

## రక్తదానంచేసి మానవత్వం చాటుకున్న ఎస్సై

**జగ్గయ్యపేట డిసెంబర్16 సూర్యన్యూస్** పట్టణ శివారు తొర్రకుంటపాలెంలో నివసించే పుల్లమ్మ అనే మహిళ జ్వరంతో బాధపడుతూ, రక్తహీనత సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. అత్యవసరంగా రక్తం అవసరమవడంతో, ఆమె కుమార్తె జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ గ్రూప్ ద్వారా సహాయం కోరారు. జగ్గయ్యపేట బ్లడ్ డోనార్స్ ద్వారా సోమవారం ఈ







వార్త తెలుసుకున్న పెనుగంచిప్రోలు సబ్ఇన్‌స్పెక్టర్ ఎం ఎస్ కే అర్జున్ తక్షణమే స్పందించారు. పెనుగంచిప్రోలు నుండి జగ్గయ్యపేటకు చేరుకుని, అవసరమైన రక్తాన్ని దానం చేసి పుల్లమ్మ ప్రాణాలకు నూతన శ్వాసను ఇచ్చారు.అనంతరం ఎస్సై అర్జున్ మాట్లాడుతూ, ఆరోగ్యవంతులైన 18 నుంచి 60 ఏళ్ల మధ్యవయస్కులు రక్తదానం చేయడం ఎంతో అవసరం. రక్తదానం పై ఎటువంటి అపోహలు లేకుండా, ధైర్యంగా ముందుకు రావాలి. రక్తదానం ఒక్కరి ప్రాణాన్ని రక్షించడమే కాదు, మనలో మానవత్వాన్ని నిలబెడుతుందని సూచించారు.రక్తం అందించిన ఎస్సైకి పుల్లమ్మ కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.స్థానికులు కూడా ఎస్సై అర్జున్‌ను ప్రశంసిస్తూ ఆయన చేసిన సేవకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.

# ఆగని గజ దాడులు...అగ్రహించిన రైతన్నలు..!

### ముమ్మాటికీ అటవీ అధికారుల వైఫల్యమే...పంట నష్ట బాధితులను ప్రభుత్వమే ఆదుకోవాలంటూ డిమాండ్

### గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 16 సూర్య న్యూస్: :** గత నెల నవంబర్ నుంచి ఇప్పటివరకు చిన్నగొట్టిగల్లు మండలంలో ఏనుగుల స్వైర్య విహారంకు అడ్డు అదుపు లేకుండా పోవడంతో





రైతు సోదరులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.గత నవంబర్ నెల 22వ తేదీ గురువారం రాత్రి విద్యుత్ షాక్ కు గురైన ఏనుగు ఒకటి అక్కడికక్కడే మృతి చెందడంతో మిగిలిన ఏనుగుల గుంపు రైతుల పొలాలపై పడి తీవ్రంగా ధ్వంసం చేస్తూ భారీగా పంటలను నష్టం చేస్తున్నాయి. ఈ ఏనుగుల దాడులలో మామిడి వరి అరటి,వంకాయ, టమోటా వంటి పంటలను పండిస్తున్న రైతు సోదరులు ఆర్థికంగా భారీగా నష్టపోయారు. ఏనుగుల దాడులను అరికట్టాల్సిన అటవీశాఖ అధికారులు చోద్యం చూస్తూ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండడంతో రైతులను తీవ్రంగా కలచి వేసింది. సంబంధిత అధికారులు సహాయక చర్యలు చేపట్టకపోవడంతో ఇక చేసేది ఏమి లేదని రైతు సోదరులంతా ఏకమై భాకారపేటలో రోడ్డెక్కి తీవ్ర ఆగ్రహంతో తమ గళాన్ని వినిపించేలా నిరసనలతో ధర్నా చేసారు. భాకరాపేట తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం మాట్లాడుతూ ఏనుగుల దాడులను అడ్డుకోకపోవడం అటవీ శాఖ అధికారుల వైఫల్యమేనన్నారు. ఈ ఏనుగుల గుంపుతో పంటలను నష్టపోయిన రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం ట్రాఫిక్ కు అంతరాయం కలగడంతో ఎస్సై రాఘవేంద్ర స్పందించి రైతులతో సానుకూలంగా మాట్లాడి ధర్నాను విరమింప జేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సునీత దామోదరం, మాజీ సర్పంచ్ సుబ్రహ్మణ్యం,డిష్ మణి,లోకనాధం,శ్రీనివాసులు మోహన శ్రీనివాసులు మౌలాలిబాబీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ పొదుపు పై ప్రజలకు
# అవగాహన కల్పించండి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబర్ 16 సూర్య న్యూస్** జిల్లాలోని విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ వాడకం పొదుపు పై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా విద్యుత్




శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో ఈ నెల 14 నుండి 20 వ తేదీ వరకు జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అందుకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజు రోజుకు విద్యుత్ వాడకం అధికం అవుతున్న నేపథ్యంలో విద్యుత్ వృధా కాకుండా ఆదా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.. విద్యుత్ ను సమర్థవంతంగా వినియోగించుకునేలా విద్యుత్ వాడకంపై అవగాహన కల్పించాలన్నారు..పాఠశాల విద్యార్థులకు వ్యాస రచన,వక్తృత్వపు పోటీలు, కళాశాల విద్యార్థులకు వర్క్ షాపులు నిర్వహించి విద్యుత్ సంరక్షణ పై అవగాహన కల్పించాలన్నారు.. మహిళా సంఘాలు,ఇతర వినియోగదారులకు, రైతులకు విద్యుత్ పొదుపు ఆవశ్యకత, సమర్థవంతంగా వినియోగించుకోవడంపై వివరించాలన్నారు. వినియోగదారులకు కరపత్రాలను పంపిణీ చేసి విద్యుత్ ఆదా గురించి అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి నవ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చిరంజీవి, డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, ఏపీ ఎస్పీడీసీఎల్ SE ఉమాపతి, DE,AE ,లు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ కు వచ్చే విభిన్న ప్రతిభావంతులు, అర్జీదారులకు వీలుగా
# తగిన ఏర్పాట్లు చేయాలి

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు డిసెంబరు 16 సూర్య న్యూస్ :** పిజిఆర్ఎస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్)కు వచ్చే విభిన్న ప్రతిభావంతులు,





అర్జీదారులు కూర్చునేందుకు, అర్జీలు రాసుకునేందుకు వీలుగా తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం నాడు జరిగే "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమానికి వచ్చే విభిన్న ప్రతిభావంతులు, అర్జీదారులు సునయన ఆడిటోరియంలో కూర్చునేందుకు గల వీలును జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ ముందు భాగాన్ని పరిశీలించి సుందరీకరణ పై అధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు."ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కు వచ్చే విభిన్న ప్రతిభావంతులకు సునయన ఆడిటోరియం పక్కన ఒక ర్యాంప్, కలెక్టరేట్ ఎంట్రెన్స్ వద్ద ర్యాంప్ ను ఏర్పాటు చేయాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. వారం లోపు ర్యాంప్ పనులు పూర్తి చేసేలా చూడాలని అదే విధంగా అర్జీదారులు కూర్చోవడానికి కుర్చీలు, ఫ్యాన్స్ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం కంప్యూటర్ ఆపరేటర్ల వద్దకు వెళ్లి అర్జీలు అన్నీ తప్పనిసరిగా ఆన్లైన్ లో నమోదు చేయాలని, సరైన ఆప్షన్ ను ఎంచుకుని సక్రమంగా రిజిష్టర్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా రెవెన్యూ అంశాలలో అనుభవజ్ఞుడైన ఒక డిటీని అర్జీల రిజిస్ట్రేషన్ కౌంటర్ వద్ద ఏర్పాటు చేయాలని, తద్వారా ఏ ఆప్షన్ లో అర్జీని నమోదు చేయాలి అని ఆపరేటర్లకు అర్థమవుతుందన్నారు.. ఏ ఆపరేటర్ దగ్గరకు అర్జీదారులు వెళ్లాలి అనేది వారికి సులువుగా ఉంటుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. వీటి పర్యవేక్షణ కోసం కెఆర్సిసి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ను ఇంఛార్జిగా నియమించాలని డిఆర్ఓను కలెక్టర్ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి నిరక్షరాస్యులైన అర్జీదారులు కూడా వస్తుంటారని, వారికి అర్జీని వ్రాయడానికి డిజిటల్ అసిస్టెంట్లను ఏర్పాటు చేయడంతో పాటు అర్జీ రాయడానికి అవసరమైన కొన్ని వైట్ పేపర్స్, టేబుల్స్ ఏర్పాటు చేయాలన్నారు. అర్జీదారుల కోసం ఒక ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి సమయం పడుతుంది కాబట్టి అంతవరకు క్యాన్స్ ద్వారా నీరు అందజేయాలన్నారు. కలెక్టరేట్ ఆవరణంలోని అన్న క్యాంటీన్ వద్ద నిరుపయోగంగా ఉన్న స్థలంలో సులబ్ కాంప్లెక్స్ కోసం ప్రతిపాదించిన స్థలాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆర్ఓ వాటర్ ప్లాంట్ వెనుక ఉన్న స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడి శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ ను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా కలెక్టరేట్ ఎదురుగా జాతీయ చిహ్నం (నాలుగు సింహాల) గుర్తు చుట్టూ ఉన్న స్థలంలో పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా గతంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయలు విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేసేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, ఆర్ అండ్ బీ ఎస్ఈ మహేశ్వర రెడ్డి తదితరులు ఉన్నారు.

## బాంబ్ స్క్వాడ్ డీఎస్పీపై తేనెటీగల దాడి

**పోలవరం డిసెంబర్ 16సూర్య న్యూస్** తేనెటీగల దాడిలో బాంబ్ స్క్వాడ్ డీఎస్పీకి తీవ్ర గాయాలైన ఘటన పోలవరంలో జరిగింది. సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు



పర్యటించనున్న నేపథ్యంలో పోలవరంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో స్పిల్ వే గేట్ వద్ద ఆయన తనిఖీలు చేస్తున్న సమయంలో తేనెటీగలు ఆయనపై ఒక్కసారిగా దాడి చేశాయి. ఈ దాడిలో రామకృష్ణకు తీవ్ర గాయాలు కావడంతో రాజమండ్రి ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

# అంతా మా ఇష్టం...ఎవరు మమ్మల్ని అడిగేది..!

## ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్న హెూటల్ యాజమాన్యం..!..నిర్లక్ష్య ధోరణిలో సంబంధిత అధికారులు..!

**పామిడి డిసెంబర్ 16 సూర్య న్యూస్** రాష్ట్రంలోని రెండో బొంబాయి గా పేరుగాంచినటువంటి పామిడి పట్టణంలో కొంతమంది హెూటల్ యజమానులు ఇష్టారాజ్యంగా వ్యవహరించి ప్రజల ప్రాణాలతో చెలగాటలాడుతూ రెండు మూడు రోజులు మురిగిన దోశ పిండి ఇడ్లీ రవ్వతో వ్యాపారాలు చేసుకుంటూ ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తున్నారని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు ఎందుకంటే ఫుడ్ ఇన్స్పెక్టర్ చుట్టపు చూపుల అత్తారింటి అల్లుడుగా వచ్చి తూతూ మంత్రంగా తనిఖీలు చేయడంతో ఏదేచంగా దాబాలు హెూటల్ వారు ఏమాత్రం శుభ్రంగా ఉంచకుండా ఆ శుభ్రంగా పెట్టిన వారిని అడిగే నాధుడు లేకుండా పోయారు వీటితో పాటు దాబాలలో మద్యం సేవిస్తూ మందుబాబులకు పర్మిషన్ ఉన్న దాబ వ్యవహరించడమే గాక వీధి రౌడీల అంతా మా ఇష్టం ఎవరికైనా చెప్పుకోండి ఎవరికి ఇచ్చే వాటాలు వారికి ఇస్తామని దాబాల యాజమాన్యం వారు యదేచ్ఛంగా చెప్పటం గమనార్హం ఎందుకంటే ఎవరు





తనిఖీలు చేయలేక పోయినప్పుడు కమిషన్ కక్కుతి పడి ప్రజల ప్రాణాలతో చెలగాటలు ఆడడమే గాక ప్రజలు కుటుంబాలు వీధిలో పడుతున్నాయి కేవలం హెూటల్ వారు వారి సంపాదన చూసుకొని ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు మాత్రం చోద్యం చూడటం వలన ఏకంగా దాబాల్లో రెండు మూడు రోజుల నుంచి పెట్టిన చికెన్ మటన్ చపాతీ పిండి దోశ పిండిలు మురుగువాసులు వస్తున్న వేడి చేసి కస్టమర్ల కడుపు కొడుతున్నారు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అవినీతికి తావు లేకుండా చేస్తారని చాలామంది ఎదురుచూస్తున్న ఇప్పుడు మాత్రం ఫుడ్ ఇన్స్పెక్టర్ మాత్రం పామిడి పట్టణం ఏమాత్రం పర్యటించకుండా వచ్చినా కానీ తూతూ మంత్రంగా తనిఖీలు చేయడమే గాక కోట యజమానికి వత్తాసుపకడం తావిస్తోందని ప్రజలు ఆరోపిస్తున్నారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు తనిఖీలు చేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వెంకటాపురం గ్రామం లో కాశినాయన
# ఆరాధన మహెూత్సవములు

**ప్రొద్దుటూరు డిసెంబర్ 16 సూర్య న్యూస్** ఎర్రగుంట్ల మండలం మాలపాడు వెంకటాపురం గ్రామంలో 25 సంవత్సరముల నాటి పురాతన కాశినాయన ఆలయాన్ని కట్టమీద



రాములమ్మ కుమార్తె కల్లూరు భాగ్యమ్మ కుమారుడు కల్లూరు దిలీప్ కుమార్ రెడ్డి సతీమణి వర్ష లఆధ్వర్యంలో సుమారు 15 లక్షల రూపాయలతో ఆధునికరించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయానికి కావలసిన ఆధునిక వసతులైన గ్రానైట్ ఫ్లోరింగ్ లైటింగ్ భద్రత కోసం ఐరన్ ఫినిషింగ్ తోపాటు ఆలయానికి రంగులు వేశారు ఈ సందర్భంగా ఆదివారం వేద పండితులతో హెూమాలు సత్యనారాయణ వ్రతం మరియు విశేష పూజలు నిర్వహించి కాశినాయన ఆరాధన ఉత్సవాలలో భాగంగా ఆధునికరించిన ఆలయాన్ని ప్రారంభించారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా సుమారు వెయ్యి మందికి అన్న ప్రసాదం భావించారు ఈ సందర్భంగా వెంకటాపురం గ్రామం వారిచే కోలాటం భజన కార్యక్రమంలో నిర్వహించినట్లు తెలిపారు.

## చిన్నారి బాలిక కుటుంబ సభ్యులను
# పరామర్శించిన మండలి రాజా

**అవనిగడ్డ డిసెంబర్ 16సూర్య న్యూస్ :** మూడు రోజులుగా కన్నబిడ్డ కనిపించక తీవ్ర ఆవేదనలో ఉన్న తల్లిదండ్రులను అవనిగడ్డ నియోజకవర్గ యువనాయకులు మండలి



వెంకట్రామ్ పరామర్శించారు. సోమవారం అవనిగడ్డ లంకమ్మ మాన్యం కాలువ గట్టుపై గుడారాల్లో నివసిస్తున్న ఆవుల గోపీ – కొండాలమ్మలను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. అదృశ్యమైన చిన్నారి దివ్య ఆచూకీ కోసం పోలీస్ బృందాలు విస్తృత గాలింపు చర్యలు చేస్తున్నట్లు తెలిపారు. ఆందోళన చెందవద్దని భరోసా కల్పించారు. గాలింపు చర్యలు జరుగుతున్న తీరును ఎస్ఐలు శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి వివరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు బాలిక ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జనసేన మండల అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎంపీటీసీలు బొప్పన భాను, కటికల వసంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శంభో శంకర అంటే....
# వరాలు ఇచ్చే దేవుడు భోగేశ్వరుడు

**పామిడి డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** పట్టణం లో ఉన్నటువంటి ప్రాచీన భోగేశ్వర స్వామి దేవాలయం లో సోమవారం కావడంతో మూల విరాట్ కి ప్రత్యేకంగా స్వామివారికి



సూర్యుడు ధనుర్ రాశి లో ప్రవేశిస్తున్న సందర్భంగా ఫాల్గుణ మాసంల, ఆరుద్ర నక్షత్రం కలసి రావడం తో తెల్లవారు ఝామూనే భక్తులు బారులు తీరారు. అభిషేకం చేస్తే సర్వ శుభాలు కలుగుతాయని ఉపన్యాస వక్త చాగంటి కోటేశ్వరరావు వారి ఉపన్యాసాలు భక్తులను మేల్కొల్పాయి.వేద పండితులు ప్రత్యేక,, విశేష పూజలు అభిషేకాలు చేశారు. ప్రత్యేక సుఘంద పుష్పలతో అలంకరణ చేశారు అనంతరం భక్తాదులు మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయల కాలం నుండి ఇక్కడ పుణ్యక్షేత్రమైనటువంటి భోగేశ్వర స్వామి దేవాలయంలో ఎంతో మహిమలకల దేవుడు శంభో శంకర శంభో శంకర అంటే వరాలు ఇచ్చే భోగేశ్వరుడు ఈ భోగేశ్వరుడు దలుచుకుంటే వారి కుటుంబాల్లో సుఖసంతోషాలు ఉండటమే గాక సంతానం లేని వారికి సంతానం కలుగుట దీర్ఘకాలం అనారోగ్యంతో బాధపడుతున్న వారు కూడా స్వామివారి దర్శనం చేసుకుంటే వారు ఆరోగ్యంగా ఉండటం ఖాయం ఎంతోమంది వందలాదిమంది స్వామివారి దర్శించుకుని హాయిగా జీవిస్తున్నారని భక్తాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ప్రధాన అర్చకులు భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రామకొండ వీఆర్వో మృతి

**తుగ్గలి డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** మండలం పగిడిరాయి గ్రామానికి చెందిన రామకొండ వీఆర్వో కేటి శ్రీనివాసులు 37 సంవత్సరాలు సోమవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా మద్దికేర మండలం బురుజల గ్రామం దగ్గర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతి చెందిన వీఆర్వో శ్రీనివాసులు కు భార్య ,ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు.ఈ విషయంపై మద్దికేర పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



# రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిని ఉత్తమ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతాం

## రోగులు సంతృప్తి చెందేలా వైద్య సేవలు ....ఎంఆర్ఐ సి.టి.స్కాన్ సక్రమంగా పనిచేసేలా చర్యలు

## రేడియాలజిష్టును ఏర్పాటు చేస్తాం రిపోర్టులు త్వరగా ఇవ్వాలి...ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్,జేసీ చిన రాముడు

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 16సూర్య న్యూస్:** సోమవారం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జరిగింది.



సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, స్పెషల్ ఆఫీసర్‌గా నియమించిన భాస్కరరెడ్డి హాజరయ్యారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను, తీసుకోబోయే చర్యలను వెల్లడించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు సంతృప్తికరంగా బయటకు వెళ్ళేలా అన్ని సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.రెండు మూడు ఫ్లోర్ల నిర్మాణం పూర్తయిందని, అవసరమైన పరికరాలు రావాల్సి ఉందని చెప్పారు. రోగులకు మరింత మెరుగైన వైద్యం, సదుపాయాలు కల్పించాలని కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. రాజీ పడకుండా రోగులకు సేవలు అందించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. ఎంఆర్ఐ సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకుంటామని, సి.టి.స్కాన్ ఆపరేట్ చేయడానికి రేడియాలజిష్టును ఏర్పాటు చేస్తామని, దీని కోసం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రతినిధులతో సంప్రదిస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. కేంద్ర ప్రభుత్వం స్థాయిలో ఉన్న వాటిని త్వరగాఏర్పాటు చేయాలని అడుగుతామని చెప్పారు. యూరియాలజిస్టు, కార్డియాలజిష్టు ఇలా అవసరమైన వారిని నియమించేందుకు చర్యలు



తీసుకుంటామని, స్పెషల్ ఆఫీసర్ భాస్కరరెడ్డి అందుకే వచ్చారని చెప్పారు. వైద్య పరీక్షల రిపోర్టులు ఇవ్వడంలో జాప్యం నివారిస్తామని, గర్భిణుల విషయంలో ఎక్కువసార్లు తిప్పకుండా రిపోర్టులు అందేలా చూస్తామని హామీ ఇచ్చారు. గతంలో ఈ ఆసుపత్రిలో ఐఎంఏ వారు సేవలు అందించేవారని, తర్వాత ఎందుకు నిలిపివేశారో వారితో మాట్లాడి మళ్ళీ వారు సేవలు అందించాలని కోరతామని చెప్పారు. గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఆసుపత్రిలో జరిగిన నిర్లక్ష్యాన్ని సరిచేస్తున్నామని చెప్పారు. బయో వ్యర్థాలను కాల్చకుండా ఎప్పటికప్పుడు తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశిస్తామని ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ చిన్న రాముడు మాట్లాడుతూ ప్రస్తుతం ఆసుపత్రి లో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఒక ప్రొఫెసర్ మరియు డిప్యూటీ సూపరింటెండెంట్‌గా ఒక అసోసియేట్ ప్రొఫెసర్ మరియు CASRMOగా ఒక CMO సేవలను ఉపయోగిస్తున్నామన్నారు. రాజమహేంద్రవరం ప్రాంగణంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా ఇ–కార్నర్/ బ్రాంచ్ ఏర్పాటు, రాజమహేంద్రవరంలోని జిటిజిహెచ్‌లోని ఆయుష్ మెడికల్ ఆఫీసర్లను హెచ్‌డిఎస్ నుండి సక్రమంగా ఖర్చు



చేస్తూ సర్దుబాటు చేయాలన్నారు. , లాండ్రీ డిపార్ట్‌మెంట్ కోసం వినియోగిస్తున్న IFB వాషింగ్ మెషీన్ యొక్క మరమ్మతులు, GTGH, రాజ మహేంద్రవరంలోని అన్ని విభాగాలకు BSNL ఇంటర్‌కామ్ సేవలను అందించడం, 2022 అక్టోబర్ 1 నుండి 2024 నవంబర్ 30 వరకు NTR వైద్య సేవ & HDS నుండి చేసిన ఖర్చుల ధృవీకరణ, ఆసుపత్రి అభివృద్ధికై తీసుకోవలసిన పలు అంశాలను సమావేశం దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు.ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.ఎం. లక్ష్మి సూర్య ప్రభ, ఎం.డి., (ఎస్పిఎం) ఆసుపత్రికి కావలసిన పలు విషయాలపై తయారు చేసిన ఎజెండా పాయింట్లను చర్చించి వాటి పరిష్కారానికై తీర్మానాలు చేయుట జరిగినది. సమావేశంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. లక్ష్మి సూర్య ప్రభ, జిజిహెచ్ స్పెషల్ ఆఫీసర్‌గా భాస్కరరెడ్డి ఆసుపత్రి కమిటీ సభ్యులు కేబుల్ మురళి, అనూప్ జ్కెన్, ఉమా, గుత్తుల సత్యనారాయణ, సూపరిండెంట్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# ఆరంభమైన ధనుర్మాస పూజలు...

### ప్రత్యేక అలంకరణగా శ్రీ సిద్ధేశ్వరుడు

**హొళగుంద డిసెంబర్ 16 సూర్య న్యూస్:** మండలకేంద్రంలోని కొండగుహలలో స్వయంభువుగా వెలసిన శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు





సోమవారం తెల్లవారుజామున ప్రారంభం అయ్యాయి. ఈ పూజలు జనవరి నెల 14వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ ధర్మకర్త, మాజీ సర్పంచ్ రాజా పంపన్న గౌడ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా శ్రీ సిద్ధేశ్వర స్వామి ఆలయం నందు వేద పండితులు రేణుకారాధ్య మంత్రోచ్చారణలతో ధనుర్మాస పూజలు సోమవారం నుండి వచ్చే ఏడాది జనవరి నెల 14, వ తేదీ మంగళవారం వరకు నెలరోజుల పాటు ధనుర్మాస పూజలు నియమ నిష్ఠలతో జరగనున్నాయని మండల ప్రజలు పూజా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. సోమవారం ప్రారంభ పూజలలో భాగంగా స్వామివారికి కుంకుమార్చన మహా మంగళహారతి ఆకు పూజ బండార అర్చన తదితర ప్రత్యేక పూజలను పండితులు జరిపారు. పూజా కార్యక్రమం అనంతరం వచ్చిన భక్తాదులకు ధూప దీప నైవేద్యాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు ,తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర

# పోస్టర్లు విడుదల

### సావిత్రి భాయి పూలే మహిళా సాధికార కమిటీ మహిళా వ్యవస్థాపక అధ్యక్షురాలు తోక భారతి

**గుంతకల్లు డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సావిత్రిబాయి పూలే మహిళ సాధికార కమిటీ ఆధ్వర్యంలో



సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర పోస్టర్లను ఆ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు తోక భారతి విడుదల చేశారు. ఈ సందర్భంగా తోక భారతి మాట్లాడుతూ... సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కిషోర్ కుమార్ ,నాగేశ్వర్ నాయక్ , బండారి పురుషోత్తం,గంధం డేవిడ్ ,తలారి, వెంకటేష్, వై.పాండు, విరేష్ కుమార్ , గవ్వల నాగేంద్ర ,బండారు రవి తదితరులు పాల్గొన్నారు.

# నేడు రెవెన్యూ సదస్సు

### రైతులు సద్వినియోగం చేసుకోవాలి : తాసిల్దార్ చంద్రశేఖర్



**విడవలూరు డిసెంబర్ 16 సూర్య న్యూస్** విడవలూరు మండలం ముదివర్తి రెవెన్యూ గ్రామం అన్నారెడ్డి పాలెం లో ని సచివాలయంలో మంగళవారం నాడు గ్రామ రెవెన్యూ సదస్సును నిర్వహిస్తున్నట్లు విడవలూరు తాసిల్దార్ చంద్రశేఖర్ తెలిపారు. రైతుల లకు సంబంధించిన భూ సమస్యలను ఈ రెవెన్యూ గ్రామ సదస్సులు తెలుసుకొని పరిష్కారం చేసుకోవచ్చన్నారు. ఈ సదస్సులను ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన...

# మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి





**సి బెలగల్ డిసెంబర్ 16 సూర్యన్యూస్ :** మండలంలోని రెండవ గ్రామ సచివాలయాన్ని, మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి,మరియు మాజీ జెడ్పిటిసి చంద్రశేఖర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విస్తరణ అధికారి గ్రామ సచివాలయంలోని హాజరు రిజిస్టర్లను ,సచివాలయ సిబ్బంది పనితీరును,మూమెంట్ రిజిస్టర్లను, పరిశీలించారు. అదేవిధంగా మూడు నెలలుగా డిజిటల్ అసిస్టెంట్ మెడికల్ లీవ్ లో ఉన్నారని ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు.

## బాలకృష్ణ కు కృతజ్ఞతలు తెలిపిన

# ఆయుకట్టు చైర్మన్ యస్.ఆంజనరెడ్డి

**హిందూపురం డిసెంబర్ 16సూర్య న్యూస్ :** స్థానిక శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఎమ్మెల్యే వ్యక్తికత కార్యదర్శి శ్రీనివాస రావు ఆశీసులతో బాలంపల్లి పంచాయతీ



చలివెందల పెద్ద చెరువు ఆయకట్టు చైర్మన్ గా యస్ అంజినరెడ్డి, వైస్ చైర్మన్ గా సి.యన్.వెంకటరెడ్డి, నంబర్లు గా యు శ్రీరాములు, ఎం అశ్వ ర్తప్ప, సి.వి . వెంకటేశులు లను ఏకగ్రీవంగా గా ఎన్నుకోవడంతొ సర్వదా టీడీపీ పార్టీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికలో పాల్గొన్న చలివెందల, బాలంపల్లి, చెర్లోపల్లి, రాచపల్లి, మీనకుంటపల్లి గ్రామాల ప్రజలు, రైతులు, నాయకులు పాల్గొన్న వారికి ఈ విజయానికి కృషి చేసిన శాసనసభ్యులు శ్రీ బాలకృష్ణకి మరియు ఎమ్మెల్యే వ్యక్తికత కార్యదర్శి శ్రీనివాస రావు కి మండల నాయకులకు, ప్రజలకు, రైతులకు నా యొక్క ధన్యవాదములు అని ఆయకట్టు కమిటీ ఈ సందర్భంగా తెలిపారు.

## ఆర్ అండ్ బి అతిథి గృహంలో షెడ్యూల్ తెగల ప్రజ సంఘాల ప్రతినిధులు అర్జీలను స్వీకరణ

### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ వదిత్య శంకర్ నాయక్ వెల్లడి



**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 16 సూర్య న్యూస్:** తూర్పు గోదావరి జిల్లాలో పర్యటన లో భాగంగా ఆర్ అండ్ బి అతిథి గృహంలో డిసెంబరు 17 ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు ఆర్ అండ్ బి అతిథి గృహంలో షెడ్యూల్ తెగల ప్రజల నుంచి, సంఘాల ప్రతినిధులు నుంచి అర్జీలను స్వీకరించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వదిత్య శంకర్ నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ తూర్పు గోదావరి జిల్లా కు చెందిన గిరిజన తరగతులకు ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తదుపరి మంగళవారం సాయంత్రం 3 గంటలకు పత్రికా విలేఖరుల సమావేశంలో పాల్గొనడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

# కుష్టి వ్యాధి మరియు క్షయవ్యాధి నివారణ పై అవగాహన సదస్సు

### డిప్యూటీ డెమో డాక్టర్ కిరణ్ కుమార్

**చిన్నగొట్టిగల్లు డిసెంబర్ 16 సూర్య న్యూస్** తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కుష్టు మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ శ్రీనివాసుల రెడ్డి ఆదేశాల మేరకు కిరణ్ కుమార్ డిప్యూటీ డెమో, భాకరాపేట పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సోమవారం చిన్నగొట్టిగల్లు స్త్రీ శక్తి భవన్ నందు జరిగిన సమాఖ్య సమావేశము ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కుష్ఠ వ్యాధి, డయేరియా, దోమల నివారణ చర్యల పై అవగాహన కల్పించారు అంతేకాకుండా శరీరంపై స్పర్శ లేని మచ్చలు, ఉన్నట్లయితే కుష్ఠ వ్యాధి లక్షణాలుగా అనుమానించాలని వ్యాధి నిర్ధారణ కొరకు దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల్ని సంప్రదించాలని తెలిపారు. కుష్ఠువ్యాధిగా నిర్ధారణ జరిగితే ఖరీదైన మందులు మరియు శస్త్ర చికిత్సలు ఉచితంగా అందించడం జరుగుతుంది అని పేర్కొన్నారు. కుష్ఠు వ్యాధిగ్రస్థులకు ఉచితంగా ఎంసీఆర్ చెప్పులు ఉచితంగా పంపిణీ చేస్తామని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు నీరు కలుషితం అయ్యే అవకాశం ఉందని అటువంటి కలుషిత నీటిని తాగినట్లైతే డయేరియా వచ్చే అవకాశం ఉందని కనుక నీటిని కాచి చల్లార్చి తాగాలని అలాగే వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని తెలిపారు.



పరిసరాలలో నీరు నిలువ ఉన్నట్లైతే దోమలు వృద్ధి చెందుతాయని,దోమకాటు వలన మలేరియా,డెంగీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. జ్వరము, తల నొప్పి, కండరాల నొప్పి, వాంతులు, కంటి లో నొప్పి మొదలైన లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యులను సంప్రదించాలని సూచించారు. దోమలు పుట్టకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలని పరిసరాలలో ముఖ్యం గా కొబ్బరి చిప్పలు, టైర్లు,తొట్టెలు మొదలైన వాటి లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని,అలాగే దోమలు కుట్టకుండా దోమ తెరలు వాడడం, పచ్చివేపాకు పొగ వేసుకోవడం,కిటికీ లకు మెష్ లు బిగించు కోవడం వంటివి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో శ్రీమతి లక్ష్మీ దేవి ఏపీఎం, ఇతర %జశీ% సిబ్బంది, గిరిజ ఎ ఎన్ఎమ్, కమల, శోభారాణి ఆశ కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విజయవాడ విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావంకు

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు ఆహ్వానం

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 16 సూర్య న్యూస్** జనవరి 5వ తేదీన విజయవాడలో జరిగే విశ్వహిందూ పరిషత్ హైందవ శంఖారావం బహిరంగ సభకు జగ్గంపేట



శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కు ఆహ్వానం అందించిన విశ్వహిందూ పరిషత్ జగ్గంపేట ప్రఖండ అధ్యక్షులు పా బోలు సీతారామస్వామి ఈ సందర్భంగా మాట్లా డుతూ జనవరి 5వ తేదీనవిజయవాడ గన్నవరం విమానాశ్రయం సమీపంలో జరుగుతున్న హైందవ శంఖారావం కు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూను ఆహ్వానించామని మా ప్రధాన డిమాండ్స్ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కలిగించేలా చర్యలు తీసుకోవాలని, దేవాలయాల్లో దేవాలయ ధర్మాదాయ శాఖలో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని, దేవాలయాల దుకాణాలలో అన్య మతస్తులు పనిచేయరాదని, దేవాలయాల ఆస్తులను అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకోవాలని, హిందూ ఆలయాలపై ఉన్మాదంతో కుట్రపూరితంగా దేవత విగ్రహాలను ధ్వంసం చేస్తున్న వారిని కఠినంగా శిక్షించే నూతన జీవో తీసుకురావాలని, గోవధ నిషేధించాలని దేవాలయాల ఆదాయాన్ని ధర్మ ప్రచారానికి మాత్రమే వాడాలి అని గోమాతను జాతీయ జంతువుగా ప్రకటించాలని పాబోలుస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, అడబాల భాస్కరరావు, పాలచర్ల సత్యనారాయణ, అడబాల ఆంజనేయులు, జాస్తి వసంత్, ఉప్పులూరి పల్లయ్య, కొత్త నాగ పండు, పిటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

### గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణను

# పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ /గండేపల్లి డిసెంబర్ 16 సూర్య న్యూస్** గండేపల్లి మండలం సూరంపాలెం గ్రామానికి చెందిన గండేపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు కుంచే రామకృష్ణ గారి



తల్లి మహాలక్ష్మి ఇటీవలే మరణించారు. సోమవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ రామకృష్ణను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గండేపల్లి గ్రామానికి చెందిన పసుమర్తి సావిత్రమ్మ ఇటీవలే మరణించడంతో వారి కుమార్తె కొంగర శారదను వారి బంధువు పసుమర్తి రాంబాబును పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయి తేజ, వైస్ ఎంపీపీ కుంచె రాజా, పోసిన బాబురావు, క్లస్టర్ ఇంచార్జి బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశీ, వెంపాటి రాజు, రెడ్డి సుబ్బారావు, కంటిపూడి రామయ్య, యిప్పె ర్ల బాబి, మాగంటి బాబి, లంజపల్లి రామకృష్ణ, పైలా వెంకన్న, గరికపాటి రమణ, అల్లం గోవిందు, మేడిశెట్టి నారాయణరావు, దేవన వీరబాబు, అల్లం అబ్బు, చెల్లి రవి, వెంకటరమణ, అల్లం భద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

## పెళ్ళికానుక అందించిన

# ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**కాకినాడ /జగ్గంపేట డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** స్థానిక రావులమ్మ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో జ్యోతుల నెహ్రు ఫౌండేషన్ పెళ్లి కానుక జగ్గంపేట శాసన



సభ్యులు జ్యోతుల నెహ్రూ పెళ్లి కానుక 20,000/- గండేపల్లి మండలం తాళ్లూరు గ్రామానికి చెందిన ఆరుగొల్లు వెంకటరావు కుమార్తె సునీత రాణి కి చెక్ అందజేశారు. పేద కుటుంబాలలో ఆడ బిడ్డలా వివాహ సమయం లో జ్యోతుల నెహ్రు ఫౌండేషన్ ఆర్థికం గా ఆదుకుంటుంది అని ఎమ్మెల్యే నెహ్రూ తెలియజేశారు. ఈ కార్యక్రమము నియోజక వర్గం లో తూచా తప్ప కుండా అమలు చేస్తాము అని తెలిపారు. ఈ పెళ్లి కానుక ని పొందుటకు వివాహ సమయానికి 9 రోజులకి ముందు గా ఫౌండేషన్ ఆఫీస్ నందు నమోదు చేయుంచు కోవాల్సి వున్నది. ఈ కార్యక్రమంలో పోతుల మోహనరావు, తాళ్లూరు సర్పంచ్ శిలామంతుల వీరబాబు, మాజీసర్పంచ్ పి వెంకటేశ్వరరావు, బొల్లం రెడ్డి రామకృష్ణ, సుంకవిల్లి రాజు, కోండ్రు అప్పలరాజు, గద్దె మారుతి తదితరులు పాల్గొన్నారు.

## సుస్థిరాభివృద్ధి లక్ష్యాల స్థానికీకరణపై...

# మండల స్థాయి అధికారులకు శిక్షణలు

**నాదెండ్ల డిసెంబర్ 16సూర్య న్యూస్ :** మండలం లోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నాడు గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాల (17) గురించి







గ్రామ సర్పంచులకు, పంచాయతీ కార్యదర్శు లకు, గ్రామ సచివాలయాల సిబ్బందికి, ఇతర మండల స్థాయి అధికారులకు నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని ఏపీ ఎస్ ఐ ఆర్ డి పి ఆర్ అధికారి మోహన్ రావు సోమ వారం ప్రారంభించారు. నాలుగు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో గ్రామ స్థాయిలో చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పన, అమలు, బడ్జెట్ అంచనాల తయారీ వంటి పలు విషయాలపై శిక్షణ ఇవ్వనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తలతోటి రాణి, ఎంపీడీవో స్వరూప రాణి, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది సైదారావు, కెనడీ, పద్మ, ఈవోపీఆర్డీ నిర్మల లక్ష్మీ కుమారి, వ్యవసాయ అధికారి అందె హరి ప్రసాద్, ఎంఈవో కృష్ణ రెడ్డి, పీఆర్ ఏఈ వెంకటేశ్వర రావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు, ఏపీఎం మేకతోటి రమేష్ బాబు, గణపవరం వైద్యాధికారిణి కవిత, గ్రామ సర్పంచులు, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సచివాలయాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెదేపా సభ్యత్వాలతో కార్యకర్తలకు భీమా..!

### పెరుగుతున్న ఆదరణ... సాగునీటి సంఘాల ఎన్నికల్లోను తెదేపా, కూటమి అభ్యర్థుల గెలుపు

### టిడిపి రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్య నిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్, మహిళ నాయకురాలు జ్యోతి

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్:** రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వంతో కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తూ వారికి భీమాను కల్పించడం వల్ల ఎంతో మంచి జరుగుతోందని కార్యకర్తలకు సభ్యత్వం ఓ భరోసాగా నిలుస్తోందని తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ మహిళా సీనియర్ నాయకురాలు వైకుంఠం జ్యోతి లు అన్నారు. ఈ సందర్భంగా సోమవారం వారు మీడియాతో మాట్లాడుతూ సభ్యత్వంలో తెలుగుదేశం పార్టీ ప్రభంజనాన్ని సృష్టిస్తుందని అందులోనూ కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలోని హొళగుంద మండలంలోని హెబ్బటం గ్రామం సభ్యత్వంలోనూ ముందంజలో ఉందని ఎందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ధన్యవాదాలు తెలుపుతూ శాలువా పూలమాలలతో సత్కరించారు. రాష్ట్రంలో తెదేపా సభ్యత్వానికి విశేష ఆదరణతో పాటు ఎంతో విశిష్టత ఏర్పడిందని, ఈ సభ్యత్వాల నమోదు ప్రక్రియలోనే సాగునీటి సంఘం ఎన్నికల్లో కూడా



తెదేపా కూటమి ప్రభుత్వం తమ సత్తాను చాటిందన్నారు. ఎందుకంటే అసలు వైకాపా పోటీలోనే లేకుండా ఓటమి భయంతో పోటీని విరమించుకోవడమే ఇందుకు నిదర్శనం అన్నారు. ప్రస్తుతం కార్యకర్తలు ఇదే ఉత్సాహంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా తెదేపా మద్దతుదారుల గెలుపు కోసం కృషి చేస్తూ ప్రభంజనం సృష్టిస్తారని జోష్యం పలికారు. అంతేకాకుండా పార్టీలో ఎలాంటి వర్గ విభేదాలు లేవని అందరూ కలిసికట్టుగా కూటమి పార్టీ ఆధ్వర్యంలోనే సాగునీటి సంఘాల ఎన్నికల్లో విజయం సాధించటం హర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా తెలుగు యువత రాష్ట్ర మాజీ కార్యదర్శి చిన్నహేట శేషగిరి, మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్య, హెబ్బటం విష్ణువర్ధన్ రెడ్డి, యువ నాయకులు తోక వెంకటేష్, నబి రసూల్ క్లస్టర్ ఇంచార్జి వీరేంద్ర, ఖాదర్ సవరప్ప,హెబ్బటం సాగునీటి సంఘం అధ్యక్షురాలు సరస్వతమ్మ ,వైస్ చైర్మన్ పకీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధమే హత్యకు దారితీసింది

**కొత్తచెరువు మండలం మైలేపల్లి సమీపంలో జరిగిన హత్య కేసులో ఆరుగురు ముద్దాయిల అరెస్టు**

**శ్రీ సత్యసాయి బ్యూరో డిసెంబర్ 16 సూర్య న్యూస్ :** అక్రమ సంబంధం నేపథ్యంలో ఓ వ్యక్తిని హత్య చేసిన కేసులో పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ఆరుగురు



ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండుకి పంపినట్టు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి డీఎస్పీ విజయ కుమార్ వెల్లడించారు, సోమవారం పుట్టపర్తి డిఎస్పీ కార్యాలయంలో మీడియా సమావేశంలో సీఐ ఇందిర లతో కలసి డీఎస్పీ విజయ్ కుమార్ కేసు వివరాలు తెలియజేశారు,జిల్లా ఎస్పి వి రత్న ఐపీఎస్, పుట్టపర్తి డి.ఎస్.పి బంగి విజయ కుమార్ ఆదేశాలతో కొత్తచెరువు యూపిఎస్ ఇన్స్పెక్టర్ ఎంపీ.ఇందిర మరియు వారి సిబ్బంది ఆధ్వర్యములో కొత్తచెరువు పోలీసు స్టేషన్ పరిధిలో ఇటీవల మైలేపల్లి విజయ కుమార్ ఫాంహౌస్ లో జరిగిన హత్య కేసుకు సంభందించిన ఆరుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు తెలిపారు.మృతుడు: బశెట్టి రాజశేఖర్,( 49)తండ్రి బి.పెద్ద పెద్దన్న,వృత్తి :-ఎలెక్ట్రికల్ వర్క్స్ కాంట్రాక్టర్ కులము:- గాండ్ల, స్వస్థలం బొగ్గుల పల్లి గ్రామం, నల్లమాడ మండలం, ప్రస్తుత నివాసం ఇంటి నెంబర్.1-33-21-ఈ 6, వాణీ స్ట్రీట్, కదిరి టౌన్.

**అరెస్టు అయిన ముద్దాయిల వివరాలు:-** మండలి రవీంద్రరెడ్డి,(40) తండ్రి ఏం.అంజన రెడ్డి, డోర్ నెంబర్ 9-66-బి. మెయిన్ బజార్, వేంకటగిరి పాల్యం, పెనుకొండ మండలం,ఫోన్ నెంబర్. 9959327079, ఆధార్ నంబరు 9029-9866-4523. మండలి రాధిక, వయస్సు 37 సం.లు, నా స్వగ్రామము వెంకట%శీ%పల్లి చికే. పల్లి మండలం, ప్రస్తుతం నివాసం. ఇంటి. 9-66-బి. మెయిన్ బజార్, వేంకటగిరి పాల్యం, పెనుకొండ మండలం, ఫోన్. 9959327079, ఆధార్ నంబరు6788-6699-0410.కొత్త సాయినాథ్ కుమార్ రెడ్డిఏసాయి ప్రతాప్ రెడ్డి వయసు: 34 సం.లు, %హా/శీ%. కె. వెంకట రెడ్డి, గ్రామం.ఇంటి నెంబర్ 6-181-బి. వెంకటంపల్లి, చెన్నేకొత్తపల్లి మండలం,ఫోన్ నెంబర్ %చీశీ%7569454575, ఆధార్ 3117-4416-9702. కనకేటి అనిల్ కుమార్ రెడ్డి,( 37) తండ్రి వెంకటరామిరెడ్డి, సోమందేపల్లి గ్రామం మరియు మండలం,సెల్ నెంబర్, 8328449908,ఆధార్ నంబర్ 5420-4263-4178. చిన్న హనుమంతప్పగారి వెంకటేష్,( 38)తండ్రి సీహెచ్ ఈశ్వరప్ప, చల్లాపల్లి గ్రామం, సోమందేపల్లి మండలం, సెల్ 9573497304,ఆధార్ నంబర్. 9826-8322-6405.తలారి నరేష్( 33),తండ్రి నరసింహులు, షిరిడి నగర, సోమందేపల్లి గ్రామం మరియు మండలం, సెల్ . 9989445864, ఆధార్ నంబర్ 4782-0222-0069.

**కేసు పూర్వాపరాలు:-** 12.12.2024 వ తేదీకి ముందు మైలేపల్లి విజయ కుమార్ ఫాం హౌస్ నందు నల్లమాడ గ్రామానికి చెందిన బశెట్టి రాజశేఖర్, వయస్సు( 49) బి.పెద్ద పెద్దన్న,వృత్తి :-ఎలెక్ట్రికల్ వర్క్స్ కాంట్రాక్టర్, కులము: గాండ్ల హత్య కాబడినాడు. ఈ విషయములో రాజశేఖర్ భార్య అయిన స్వర్ణ కుమారి ఇచ్చిన ఫిర్యాదు పై కొత్తచెరువు పోలీసు స్టేషన్ %జతీ.చీశీ.149/2024 ఖ/సావష.103 (1), తీ/ష% 3(5)బి ఎన్ ఎస్ యక్ట్ గా కేసు నమోదు అయ్యిందన్నారు.ఈ విషయమై పోలీసు విచారణలో తెలిసిన విషయం ఏమంటే మృతుడు బశెట్టి రాజశేఖర్ వెంకటగిరి పాల్యం కు చెందిన రాధిక హోటల్ నడుపుతుండగ, అదే ఏరియాలో కరెంటు పనులు చేపిస్తున్న మృతుడు రాజశేఖర్ కూలీల టిఫిన్ మరియు బోజనాల కోసం అని తరుచూ వస్తూ పోతూ రాధికతో పరిచయం ఏర్పడి రాధిక భర్తకు తెలియకుండా ఒకరికొకరు ఫోన్లో మాట్లాడుకుంటూ అది కాస్త ప్రేమగా మారి అక్రమ సంబంధం కు దారితీసిందన్నారు, ఇది తెలిసిన రాధిక భర్త రవీంద్ర రెడ్డి మరియు రాధిక తమ్ముడు సాయినాథ్ రెడ్డి (కానిస్టేబుల్) ఇద్దరు రాజశేఖర్ ను దండించినారు. అయిన కూడా రాజశేఖర్ రాధికతో అక్రమ సంబంధం కొనసాగిస్తుండగా, అందుకు రవీంద్ర రెడ్డి అతని బామ్మర్ది సాయినాథ్ రెడ్డి, రవీంద్ర రెడ్డి బంధువు అయిన అనిల్ కుమార్ రెడ్డి (సోమందేపల్లి), అనిల్ కుమార్ రెడ్డి స్నేహితులు అయిన హనుమంతప్పగారి వెంకటేష్, తలారి నరేష్ అందరు కలిసి రాజశేఖర్ ను ఎన్నిసార్లు హెచ్చిరించినా రాధికతో అక్రమ సంబంధం కొనసాగిస్తూ ఉన్నందున రాధిక భర్త రవీంద్ర రెడ్డి, బావమరిది సాయినాథ్ రెడ్డి, బంధువు అనిల్ కుమార్ రెడ్డి, అతని స్నేహితులు సోమందేపల్లికి చెందిన వెంకటేష్ మరియు నరేష్ లతో కలిసి పథకము రచించి సదరు రాజశేఖర్ ను కిడ్నాప్ చేసి చంపాలని నిర్ణహించుకొని 11.12.2024 వతేదీ సాయినాథ్ రెడ్డి కారు స్విఫ్ట్ డిజైర్ నెంబర్ ఏపి-39-డివి-4049 లో మైలేపల్లి విజయ కుమార్ ఫాం హౌస్ నందు ఒక ఇంటిలో ఉన్న రాజశేఖర్ ను రాడ్ మరియ కట్టెలతో తలపైన, కాళ్ళపైన, చేతులపైన కొట్టి అక్కడ నుండి అమిదాలకుంట, వెంకటంపల్లి, సికేపల్లి మీదుగా గుట్టూరుకి చేరి అక్కడ నుండి వెంకటగిరి పాలెం నకు తీసుకొనిపోయి అక్కడ ముద్దాయి రాధిక తో చెప్పుతో కొట్టించి అక్కడ నుండి కొట్టుకుంటూ వచ్చి మరల మైలేపల్లి ఫాం హౌస్ నందు పడవేసి వెళ్ళిపోయినారు. అంతట ముద్దాయిలు కొట్టిన దెబ్బలకు తీవ్ర రక్త గాయాల వలన మృతుడు రాజశేఖర్ చనిపోవడం జరిగిందన్నారు.

**చంపడానికి ఉపయోగించిన ఆయుధాలు:** 1) రెండు రాడ్లు 2) మూడు కట్టెలు 3) ఒక స్విఫ్ట్ డిజైర్ కారు నెంబర్ ఏపి-39-డివి-4049 సిబ్బంది ని అభినందించిన ఎస్పీ ఈ హత్య కేసులో ముద్దాయిలను చాకచక్కగా పట్టుకోవడంలో బాగా పని చేసిన పుట్టపర్తి డీఎస్పీ బి.విజయకుమార్, కొత్తచెరువు ఇన్స్పెక్టర్ ఇందిర మరియు వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ వి.రత్న ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

# రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం

**ప్రతి ఎకరా కు సాగు నీరు అందించాలి...రైతుల సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పనిచేయండి**

**ఏకగ్రీవమైన సాగునీటి సంఘ అధ్యక్షులను డైరెక్టర్లను ప్రత్యేకంగా అభినందించిన ఎమ్మెల్యే,మాజీమంత్రి,**

**సాగునీటి సంఘాల పాలక వర్గం సభ్యులతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,**

**మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి వెల్లడి**

**పుట్టపర్తి :**రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం లో ఏకగ్రీవమైన 15 సాగునీటి సంఘాల పాలకవర్గం సభ్యులతో పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఏకగ్రీవమైన 15 సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు డైరెక్టర్లకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గం లో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంఘం అధ్యక్షులు ,ఉపాధ్యక్షులు డైరెక్టర్లు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి పుష్పగుచ్చం అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ , రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు అదే బాటలో సాగునీటి సంఘ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు .రైతులు ఎంతో బాధ్యతతో ఉన్నతమైన పదవిని మనకు అప్పగించారని వారి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం మనందరిపై ఉందని గుర్తు చేశారు. ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనందరిపై ఉందని తెలిపారు. సాగినీటి సంఘాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో పనిచేయాలని ఎలాంటి భేషజాలకు పోకుండా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతులకు 90% డ్రిప్పు ,స్ప్రింకర్లను అందించిన విషయాన్ని గుర్తు చేశారు .అదేవిధంగా వ్యవసాయానికి పెద్ద పీట్ వేసి అధిక బడ్జెట్ ను కేటాయించిన ఘనత ఈ కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు.

# రాజమండ్రి రూరల్ పరిధిలో బోటు ర్యాంపులలో అక్రమాల పై బిజెపి ఫిర్యాదు

**బోట్ మెన్ సొసైటీ పేరుతో ఇసుక పై అధిక వసూళ్లు అధికారుల కుమ్మక్కు...బోటు ర్యాంపులలో అక్రమాల పై బిజెపి ఫిర్యాదు**

**రాజమహేంద్రవరం (సిటీ) డిసెంబర్ 16సూర్య న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ కి గ్రీవెన్స్ లో డిఆర్ఓ సీతారామ్మూర్తి కి రాజమండ్రి రూరల్ మండలం రాజమండ్రి రూరల్ పరిధిలో బోటు ర్యాంపులలో అక్రమాల పై బిజెపి ఫిర్యాదు బిజెపి పర్యటనలలో భాగంగా అందిన ఫిర్యాదులపై విచారణ చేసి గాయత్రీ, కాతేరు ఇసుక ర్యాంపులలో గమనించిన అవకతవకలు మరియు అక్రమాలు డిఆర్వో ద్వారా కలెక్టర్ దృష్టి కి తీసుకొచ్చారు ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపీశ్రీనివాస్, రూరల్ నియోజకవర్గ కొ కన్వీనర్ యానాపు ఏసు లు మాట్లాడుతూ ముఖ్యమంత్రివర్యులు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఉచిత ఇసుక ప్రవేశం పెట్టారు. కానీ ఆది అమలు చేయడంలో అధికారులు విఫలం అవుతున్నారు.బోటు ర్యాంపులు సొసైటీలకు ఇచ్చారు కానీ వారు తరలిస్తున్న ఇసుక కు నిర్వహణ ప్రయివేట్ ఏజెన్సీ కి ఇచ్చారు వారు గుత్తధిపత్యంగా నిబంధనలను ఉల్లంగిస్తున్నారు.ఇసుకను ప్రభుత్వం సూచించిన దానికంటే అధిక రేటుకు అమ్ముచున్నారు ఇది ఏ విధంగా ఉచితం అవుతుంది అని ప్రశ్నించారు. ఏజెన్సీ చార్జల పేరుతో డబుల్ రేట్లు తీసుకుంటున్నారని వీఆర్వో ఇరిగేషన్ అధికారులు అనాధికార బోటు ర్యాంపులకు అనుమతులు ఇచ్చారు ఇవి కప్పిపుచ్చటానికి ఏజెన్సీ పేరుతో డబ్బు వసూళ్లు చేస్తున్నారు శీనరేజ్, బాట ఖర్చులతో పాటుగా అదనంగా ఏజెన్సీ






ఖర్చులు, పొలిటికల్ ఖర్చులు వసూలు చేస్తున్నారు అంతే కాకుండా ఏ విధమైన అనుమతులు లేకుండా రాత్రి సమయాల్లో డ్రెడ్జింగ్ నిర్వహిస్తున్నారు డ్రెడ్జింగ్ మిషన్లు పడవలు ఈ ప్రాంతాల్లో ఏ అవసరాలకు తెస్తున్నారో క్రింది స్థాయి అధికారులు గుర్తించడం లేదు.గతంలో ఇష్టానుసారంగా కాతేరులో డ్రెడ్జింగ్ నిర్వహించడం తో హైవే బ్రిడ్జి కి ప్రమాదం అని నిపుణులు చెప్పారు కానీ బ్రిడ్జి ల వరకు వెళ్లి ఇసుకను సేకరిస్తున్నారుప్రస్తుతం భవన నిర్మాణరంగం లో రోజువారీ కూలీల పరిస్థితి బాగాలేదు ఇసుక రేట్లు అధికంగా ఉండడంతో తగ్గిన రెట్ల కోసం బిల్డర్లు ఎదురు చూసే పరిస్థితి వలన పనులు ఉండటం లేదు చిన్న కుటుంబాలు కడుతున్న నిర్మాణాలు మరియు నివాశాలపై ఇసుక అత్యధిక రేట్లు ప్రభావం చూపుతున్నాయి ఉచిత ఇసుక అనే గొప్ప సంకల్పానికి ఏజెన్సిల దోపిడీ మూలంగా చెడ్డ పేరు వస్తుంది అని అన్నారు. పై విషయాలపై రాజమండ్రి రూరల్ భారతీయ జనతా పార్టీ విస్మయం వ్యక్తం చేసింది. ఒక ప్రక్క అధికారులు ఎన్నో ఆదేశాలు ఇస్తున్నప్పటికీ అవి తూతూ మంత్రంగానే వుంటున్నాయి ఈ అవకతవకలు అక్రమాలు జరుగుతూనే వున్నాయి దీనిపై చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవలసిందిగా ప్రజలకు ప్రభుత్వం నిర్ణయించిన రేటుకి ఇసుక సరఫరా చెయ్యాలని లేని పక్షంలో ప్రజలతో కలసి ర్యాంపు ప్రాంతాలలో ఆందోళనలు చేస్తామని రాజమండ్రి రూరల్ బిజెపి నాయకులు హెచ్చరించారు కూటమి ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకువస్తే సహించేది లేదని తెలియచేసారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు ఎన్ వి బి ఎన్ ఆచారి,మండల ఉపాధ్యక్షులు భోగవెల్లి రామారావు జిల్లా ప్రధాన కార్యదర్శి పన్నాల వెంకటలక్ష్మి, మండల ప్రధాన కార్యదర్శి కుబేరరావు, జగన్నాధరావు తదితరులు పాల్గొన్నారు.

# సంజీవయ్య నగర్ కి చెందిన బ్రెయిన్ స్ట్రోక్‌తో బాధపడుతున్న వ్యక్తికి కంబాల శ్రీనివాసరావు పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం

**తూర్పుగోదావరి /గోకవరం డిశంబర్ 16 సూర్య న్యూస్:** బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్న గోకవరం గ్రామం సంజీవయ్య నగర్ కి చెందిన చిప్పల మణికంఠకు విశ్వహిందు ధర్మ



పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని, కుటుంబానికి నెలకు సరిపడా 20 కేజీలు బియ్యాన్ని ఉచితంగా అందజేశారు. చిప్పల మణికంఠ కొంతకాలంగా బ్రెయిన్ స్ట్రోక్ తో బాధపడుతున్నాడు. అతని కుటుంబ దయనీయ స్థితిని రామసేన ఉపాధ్యాక్షులు వరసాల ప్రసాద్ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాస రావు దృష్టికి తీసుకురాగా తక్షణమే స్పందించిన అయన వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలన్నారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు మామిడి అయ్యప్ప, ఇనకోటి బాపన్న దొర, తామర్ల రాంబాబు, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, కట్టా కళ్యాణ్, బీజేపీ జిల్లా కార్యదర్శి మట్టా మంగరాజు, బీజేపీ మండల అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకైనా ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి కోనేరు పూర్తి చేయాలని కలెక్టర్‌కు వినతపత్రం

**ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ విద్యార్థి సంఘం నాయకులు**



**పుట్టపర్తి :** శ్రీ సత్యసాయి జిల్లా లో ఉండే శ్రీ ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి కోనేరు ను మార్చి లో జరగనున్న బ్రహ్మోత్సవాలు నాటికీ కోనేరును భక్తులకు అందుబాటులోకి తీసుకొనిరావాలని ఏ. ఐ.ఎస్. ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహ సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన పి. జి. ఆర్. ఎస్. కార్యక్రమం లో కలెక్టర్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ పవర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నరసింహ మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లా కదిరి పట్టణంలో ప్రపంచ ప్రసిద్ధి చెందిన శ్రీమత్ ఖాద్రి లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానం ఒకటి. స్వామి వారిని దర్శించుకోవడానికి దేవస్థానానికి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. అదేవిధంగా ప్రతి ఏటా స్వామివారి బ్రహ్మోత్సవాలు లక్షలాదిమంది భక్తుల మధ్యలో జరుగుతాయి. దేవుని దర్శనం అనంతరం భక్తులు కోనేరు నందు స్నానం ఆచరించడం ఆనవాయితీ. కానీ గతంలో 4 సంవత్సరాల ముందు అధిక వర్షాల కారణంగా వచ్చిన వరదల వల్ల కోనేరు దెబ్బతినింది. ఇది జరిగి నాలుగు సంవత్సరాలు అవుతున్న మధ్యలో కట్టడానికి పనులు మొదలుపెట్టారు కానీ పూర్తి కాలేదు. ఇప్పటికైనా ఎన్డీయే ప్రభుత్వం మరియు అధికారులు స్పందించి 2025 శ్రీమత్ కదిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల సమయనికి పూర్తిచేయాలని విద్యార్థులు, యువకులు,కదిరి ప్రజల,భక్తుల తరఫున డిమాండ్ చేస్తున్నాము.లేని పక్షంలో భవిష్యత్ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చూడతామని తెలిపారు.

# కాకులు దూరని కారడవి... కథా సంపుటి ఆవిష్కరణ

**అనంతపురం :** అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో సోమవారం కాకులు దూరని కారడవి కథా సంపుటిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జూటూరు తులసీ దాసు రచించిన "కాకులు దూరని కారడవి" కథ సంపుటం అందం గాను, ఆకర్షనీయంగాను, పిల్లల మనసుకు హత్తుకునే విధంగా సరళమైనటువంటి భాషలోఉందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఇందులో కథలకు అనుగుణంగా ఛాయాచిత్రాలను చిత్రించారని, ఇందులో ఉన్న ప్రతి కథ ప్రేరణ కలిగించి చదువు పట్ల ఆసక్తిని పెంపొందిస్తాయని, కథల ద్వారా సామాజిక స్పృహ కలిగినటువంటి అనేక అంశాలు కథా రచయిత వస్తువుగా స్వీకరించడం శుభపరిణామం అని కొనియాడారు. నీతి మార్గంలో నడవడానికి కథ స్ఫూర్తి, ప్రేరణ, మార్గదర్శి అని, బాలల సమగ్ర వ్యక్తిత్వానికి ఈ రచన దోహదపడుతుందన్నారు. ప్రస్తుతం ప్రతి పాఠశాలలో ఈ పుస్తకం విద్యార్థులకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా రచయిత జూటూరు తులసీదాస్ ని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు, డిసిఇబి సెక్రటరీ గంధంనేని శ్రీనివాసులు, ఎస్ఎల్టిఏ జిల్లా అధ్యక్షులు ఆదిశేషయ్య, గుంపు ఆదిమూర్తి, గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి డెగవత్ రవీంద్ర పాల్గొన్నారు.



# సాగునీటి సంఘాల... అన్నింటికీ ఏకగ్రీవం

**మంత్రి సవితమ్మ కు కృతజ్ఞతలు తెలిపిన నేతలు**

**తెదేపాతోనే రైతు సంక్షేమాభివృద్ధి సాధ్యం ,రైతుల సంక్షేమం కోసం చిత్త శుద్ధితో పనిచేయండి**





**పెనుకొండ :** పెనుకొండ నియోజకవర్గం జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో అన్నింటినీ ఏకగ్రీవం. అధ్యక్ష, ఉపాధ్యక్షులు,టీసీ మెంబర్లుగా ఎన్నికైన వారందరూ క్యాంపు కార్యాలయం నందు మంత్రి సవితమ్మ గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. సందర్భంగా మంత్రి సవితమ్మ గారు మాట్లాడుతూ రైతు కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయంమని రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తెలిపారు అదే బాటలో సాగునీటి సంఘ పాలకవర్గం రైతుల సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు .రైతులు ఎంతో బాధ్యతతో ఉన్నతమైన పదవిని మనకు అప్పగించారని వారి సంక్షేమం కోసం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేయాల్సిన అవసరం ఉందని . ప్రతి ఎకరాకు సాగునీటిని అందించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులుగా మనందరిపై ఉందని మంత్రి సవితమ్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన సాగునీటి సంగం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు ,మరియు టీసీ మెంబర్లు కూటమీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బాలీవుడ్‌లో ప్రత్యేకమైన రికార్డును సృష్టించిన 'పుష్ప 2'

**ఏపీ స్టేట్ బ్యూరో డిసెంబర్ 16సూర్య న్యూస్** ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన మరియు సుకుమార్ దర్శకత్వం వహించిన పుష్ప 2: ది రూల్ యొక్క భారీ విజయంతో పాన్-ఇండియన్ సూపర్ స్టార్‌గా తన స్థాయిని పదిలపరచుకోవడం కొనసాగిస్తున్నారు. ఈ సినిమా బాక్సాఫీస్ రికార్డులను తిరగరాస్తూ తిరుగులేని జోరును కొనసాగిస్తోంది. రెండవ వారాంతంలో పుష్ప 2 హిందీ బెల్ట్‌లో 100 కోట్ల పైగా వసూలు చేసిన మొదటి భారతీయ చిత్రంగా చరిత్ర సృష్టించింది. రెండో ఆదివారం వసూళ్లు భారీగా 54 కోట్ల గ్రాస్, సినిమా మొత్తం హిందీ కలెక్షన్ ఇప్పుడు 561.5 కోట్ల గ్రాస్ కి చేరుకుంది. ఒక్క హిందీ వెర్షన్ ఆకట్టుకునే రెండవ



వారాంతంలో (శుక్రవారం-ఆదివారం) 128 కోట్ల నికర వసూళ్లు, మరే ఇతర భారతీయ సినిమాకి సాధ్యం కాని మైలురాయి, రికార్డు స్థాయిలో ప్రేక్షకులను థియేటర్లకు రప్పించి ట్రేడ్ విశ్లేషకులను ఆశ్చర్యపరిచింది. రష్మిక మందన్న కథానాయికగా నటిస్తుండగా, ఫహద్ ఫాసిల్ కీలక పాత్రలో నటిస్తున్నారు. సపోర్టింగ్ క్యాస్ట్‌లో జగపతి బాబు, జగదీష్, సునీల్, అనసూయ మరియు రావు రమేష్ ఉన్నారు. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా పలు భారతీయ భాషల్లో విడుదలైంది. థమన్, సామ్ సిఎస్ మరియు ఇతరుల అదనపు సహకారాలతో దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చారు.